17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 02 మార్చి 2024 | పేజీలు 12

### జేఎన్టీయూ అనంతపురముకు

# నాక్ ఏ గ్రేడ్



**అపూర్వ చరిత్ర కలిగిన జేఎన్టీయూకు ఏ గ్రేడ్ దక్కడంపై హర్షం**

**సంతృప్తి వ్యక్తం చేస్తూ తొలి అవకాశం లోనే ఏ గ్రేడ్ ను సాధించుకున్న జేఎన్టీయూ అనంతపురం**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

అనంతపురం జెఎన్టియుకు అరుదైన గౌరవం దక్కింది. నాక్ బృందం యూనివర్సిటీ పరిధిలో ఉన్న వసతులు అవకాశాలను ఆధారంగా చేసుకొని అత్యుత్తమ గ్రేడ్ ను అందజేశారు. గత నెల 22 నుంచి 24 వరకు నాక్ బృందం జేఎన్టీయూ అనంతపురం పరిధిలో పర్యటించారు. జేఎన్టీయూ అనంతపురం అనుబంధ కళాశాలల లో ఉన్న అనేక వసతులు ఇక్కడికి టీచింగ్ స్టాఫ్ విద్యార్థులకు అందిస్తున్న బోధన రోడ్లు స్వచ్ఛత తదితర అంశాలను నిశితంగా పరిశీలించిన బృందం శుక్రవారం తన వెబ్సైట్లో జేఎన్టీయూ అనంతపురం కు ఏ గ్రేడ్ ను అందిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం జేఎన్టీయూ అనంతపురం ప్రాంగణంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ అనంతపురం

మిగతా 3లో




## సార్.. సార్.. టికెట్

# ఎవరికి?

పట్టు కేంద్రమైన ధర్మవరం. రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపుఉంది. సార్వత్రిక ఎన్నికలు వచ్చాయంటే ధర్మవరం సీటు ఏ పార్టీలో ఎవరికి వచ్చిందంటూ చర్చలు కూడా అంతే స్థాయిలో జరుగుతుంటాయి. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో అనంత ఉమ్మడి జిల్లాలో ప్రజలంతా ధర్మవరం సీటుపైనే కుతూహలం కనపరుస్తుంటారు.

- ఉమ్మడి జిల్లా అంతటా ధర్మవరం పైనే దృష్టి
- అందరి నోటా హాట్ టాపిక్‌గా మారిన టికెట్
- పొత్తులో సీటు దక్కించుకునే అదృష్టవంతులెవరో!
- ఎవరికివారు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ పావులు కదుపుతున్న వైనం
- టికెట్ కోసం పరిటాల కుటుంబం అక్కడే తిష్ఠ
- గోనుగుంట్ల సైతం నేనేమి తక్కువ కాదన్నట్లు తనదైన శైలిలో ప్రయత్నాలు

03 పేజీలో

**ధర్మవరం మేజర్ న్యూస్ :**

అందుకు ప్రధాన కారణం పట్టు కేంద్రంగానే కాకుండా ఇదిబలమైన ఫ్యాక్షన్ ప్రాంతం కావడం కూడా ఒక కారణం. ప్రస్తుతం టీడీపీ జనసేన పొత్తు ఉండగా తాజాగా బిజెపితో కూడా పొత్తు ఉంటుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో ఇక్కడ సీటు దక్కించుకోవడా నికి ఒకే సామాజిక వర్గానికి చెందిన రెండు కుటుంబాల ఈ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ఉండడం ఆ రెండు కుటుంబాల మధ్య రాజకీయంగా పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా వారి మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉండడమే. దీంతో ధర్మవరం టికెట్ ఉమ్మడి అనంత జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ రెండు కుటుంబాల్లో పొత్తులో భాగంగా ఎవరికి దక్కుతుందో అన్న ఆత్రుత అందరిలో నెలకొంది. ఆ రెండు కుటుంబాలే పరిటాల వర్సెస్ గోనుగుంట్ల. వీరిద్దరిలో సీటు దక్కించుకునే వీరుడెవరో నన్న టెన్షన్ ప్రతి ఒక్కరిలో నెలకొంది.

03

### ఉద్యోగుల పట్ల

# ప్రభుత్వం కక్ష సాధింపు

**వేధింపులతో ఉద్యోగులను అణగదొక్కుతున్నారు**

**ఏపీటీఎఫ్ ధర్నాకు మద్దతిచ్చిన**



**కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు**

**అసంపూర్ణంగా ఉన్న ఏపీటీఎఫ్ నూతన భవనాన్ని పూర్తి చేస్తామని హామీ**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి ఉద్యోగులను వేధించడం వారికి అందించాల్సిన వాటిని అందించ కుండా ఇబ్బందులకు గురి చేయడమే

### ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

# సాయిరత్న ఆసుపత్రి పై చర్యలు తీసుకోండి



**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కోరిన బాధితులు**

**ప్రాణం పోయినా పట్టించుకునే పరిస్థితి లేని ఆసుపత్రులను సీజ్ చేయాలి**

**డిమాండ్ చేసిన వివిధ ప్రజా సంఘాల నాయకులు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సాయిరత్న ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల

మిగతా 2లో



# ఎన్నికల కోసం అన్ని విధాలా సన్నద్ధం

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఫామ్‌ల తొలగింపులు, ఎపిక్ కార్డుల ముద్రణ మరియు పంపిణీ స్థితి, శిక్షణా కార్యక్రమాలు, ఫిర్యాదులు, ప్రతికూల వార్తలు, డిఈఎంపి, జిల్లా కంట్రోల్ రూమ్స్,షల్ మీడియా సెల్ ఏర్పాటు, ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, నివేదిక నిర్వహణ వ్యవస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల నుండి జిల్లా నోడల్ అధికారుల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

మిగతా 3లో

## సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ జూనియర్ కళాశాలలో, కెవిఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలను మార్చి 1వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు.



ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరుగుతు న్నాయన్నారు. మొదటి, రెండవ సంవత్సరం కలిపి 41,556 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిఈఓ. వెంకటరమణనాయక్, ఆయా కాలేజీల ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** నిరుపేద కుటుంబాల్లోని విద్యార్థులు ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నందున దానిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్న విద్యా దీవెన ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన త్రైమాసిక ఫీజు రీయంబర్స్మెంట్ అందించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి,జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, వివిధ కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ

మిగతా 2లో

## ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి
# దరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపల్



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరోవ తరగతి ప్రవేశానికి 3-3-2024 నుండి 31- 3-2024 తేదీలోపు ఇంటర్నెట్ కేంద్రంలో డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ, సిఎస్ఈ, ఏపీ, జిఓవి, ఇన్/ఏపీ ఎమ్మెస్. ఏపి. జిఓ వి.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సతీష్ తెలిపారు. ఈ అవకాశాన్ని మండలం లోని ఎస్సీ, ఎస్టి, బీసీ, ఓసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని 'ప్రిన్సిపల్ సతీష్ బాబు తెలిపారు.

## రైతుల ముసాయిదా జాబితాను విడుదల



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం లోని రబీ 2023 - 24 కి సంబంధించిన ఈ క్రాప్ బుకింగ్ నమోదు ఆర్ బి కే సిబ్బంది ల ద్వారా రైతులకు చైతన్యపరిచి పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేయడం జరిగింది. మండలం లో అన్ని గ్రామాలలో ఈ - క్రాప్ నమోదు చేసిన రైతుల యొక్క ముసాయిదా జాబితాను పెట్టడం జరిగింది. సామాజిక తనిఖీలో భాగంగా మండలం లోని అన్ని గ్రామాలలో ఈ ముసాయిదా జాబితాను 01.03.2024 నుంచి 03.03.2024 సామాజిక తనిఖీల కోసం ప్రదర్శించడం జరుగుతుంది మరియు గ్రామ సభలు కూడా నిర్వహించడం జరుగుతుంది అన్ని మండలం వ్యసాయం అధికారి సోమశేఖర్ తెలిపారు. 05.03.2024 లోపల రైతులకు ఏమైన సందేహాలు ఉంటే రైతు భరోసా కేంద్రం లో రైతు భరోసా సిబ్బందిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. 08.03.2024 ఫైనల్ లిస్టు పెట్టడం జరుగుతుంది. **రబీ సీజన్‌లో మండలంలోని** : వరి - 2060.51, వేరుశనగ - 1037.3, మొక్క జొన్న - 385.82, ఆముదం - 13.09, శనగలు - 86.09, అలసందలు - 3.80, పెసలు - 11.32,ఉలవలు - 52.34, జొన్న - 1.60, కొర్రలు - 7.50 మొత్తం: 4028.35 ఎకరాల 1730 మంది రైతులుకు ఈ క్రాప్ నమోదు చేయడం జరిగింది అన్ని ఏవో సోమశేఖర్ తెలిపారు

## బియ్యం బహిరంగ వేలం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి పురస్కరించుకొని భక్తులు స్వామికి కానుకల రూపంలో సమర్పించిన బియ్యానికి నేడు (శనివారం) బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సమూహ దేవాలయ కార్యనిర్వహణాధికారి అంగదాల కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దేవదాయ శాఖ అధికారులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఉదయం 11గంటలకు వేలం ఉండునని చెప్పారు. రూ.2వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. సూర్యనారాయణ స్వామికి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన బియ్యం బహిరంగ వేలంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొనవలసిందిగా కోరుతున్నట్లు ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు.

## జాతీయ పోలీసు క్రీడలలో
## సిల్వర్ పతకం సాధించిన జిల్లా మహిళా పోలీస్

యోగా విభాగంలో రెండవ స్థానంలో నిలిచిన
అనంతపురం రూరల్ మహిళా కానిస్టేబుల్ దీప

విజేతను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మహారాష్ట్రలోని నాగపూర్ లో గత నెల 26 నుండి మార్చి 2 వరకు 72వ జాతీయ పోలీసు క్రీడలు జరుగుతున్నాయి. యోగా విభాగంలో... అనంతపురం జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ మహిళా పోలీసు కానిస్టేబుల్ దీప విశాఖపట్నం దిశా పోలీస్ స్టేషన్ సి.ఐ కళ్యాణితో కలిసి రిథమిక పెయిర్ యోగాసనాల విభాగంలో పాల్గొన్నారు. రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ పతకాలను కైవసం చేసుకున్నారు. విజేత దీపను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

## విడపనకల్లో ఫ్రైడే డ్రై డే.. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కరపత్రాలు పంపిణీ



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మలేరియా, టైఫాయిడ్ గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. విడపనకల్లో ఇంటింటికి తిరిగి జాతీయ కీటక జనతా వ్యాధుల నియంత్రణ కార్యక్రమ కరపత్రాలను వైద్యా ఆరోగ్య సిబ్బంది ద్వారా పంపిణీ చేయించారు.విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌తో కలిసి వైద్య ఆరోగ్య సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి రక్తపు నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపుతున్నారా లేదా సకాలంలో అని ల్యాబ్ టెక్నీషియన్ నూర్ భాషా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు ప్రతిరోజు ఓపి విభాగమునకు ఎంత మంది రోగులు హాజరవుతున్నారు, వారిలో ఎందరు జ్వరంతో బాధపడుతున్నారు. ఎంతమందికి రోగులకు రక్తపు నమూనాలు సేకరిస్తున్నారని రికార్డులను చూసి ల్యాబ్ టెక్నీషియన్‌కు విచారించి తగు సలహాలు సూచనలు సిబ్బందికి అందజేశారు.

## రాయదుర్గంలో టీడీపీకి విశేష ప్రజాదరణ



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఎనలేని ఆదరణ, అభిమానం ప్రజల నుండి లభిస్తోందని రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన పట్టణ నాయకులతో కలిసి 2వ వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. మోసపూరిత నవరత్నాల పథకాలతో తాము వంచనకు గురయ్యామని టిడిపి సూపర్ సిక్స్ పథకాలు పేదలకు మేలు చేసేవిగా ఉన్నాయని వార్డులో పలువురు ప్రజలు కాలవతో తెలిపారు. నిత్యావసరాల ధరలను అమాంతం పెంచడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాలు దుర్భరంగా మరాయన్నారు. తమ సంపాదన అంతా తినడానికి ఖర్చు అవుతోందని పలువురు మహిళలు కాలవతో ఆవేదన వ్యక్తం చేశారు. టైలర్లకు అందాల్సిన ఆర్థిక సాయం అందడం లేదని, లేని పోని ఆశలు చూపి తమని వైసిపి నాయకులు మోసం చేస్తున్నారని గార్మెంట్స్ కార్మికులు బాధను వ్యక్తం చేశారు. జగనన్న తోడు పథకం ద్వారా చిన్న, చిన్న వ్యాపారం చేసుకుంటున్న మహిళలకు ఆర్థిక సాయం చేస్తానని మాయమాటలతో కాలయాపన చేస్తున్నారని పలువురు మహిళలు కాలవతో ఆందోళన చెప్పారు. అరకొర సాయం చేసి, కొండంత ప్రచారాన్ని వైసిపి నాయకులు చేస్తున్నారన్నారు. జగన్ సంక్షేమ పథకాలు అందని ద్రాక్షలాగా ఉన్నాయని అన్ని వర్గాల ప్రజలు చర్చికుంటున్నారని కాలవ తెలిపారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు చల్లని పాలన కోసం జనం ఎదురు చూస్తున్నరని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి ప్రవీణ్, బజార్ అశోక్ బాబు, బండి భారతి, పూజారి శివ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాష, జీలాన్, ఉస్మాన్, హమీద్, డాక్టర్ ఛన్నవీర వెంకటస్వామి, వడ్డే సీనా, మంత సీనా, పైతోట అంజి తదితరులు పాల్గొన్నారు.

## మూడు దుకాణంలో చోరీ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రం లోని కుంటలో బతుకుతెరువు కోసం అంగళ్లు నిర్వహించుకుని జీవనం సాగిస్తున్నారు. ఒకటే రోజు మూడు దుకాణాల్లో చోరీ చేసినట్లు బాధితులు జాఫర్ శేఖర్ షబ్బీర్ తెలిపారు. శుక్రవారం ఉదయం దుకాణం బీగాలు తెరవగా దొంగలు పైనున్న రేకులు తొలగించి పాల్పడినట్లు ఒక దుకాణంలో 20000రూపాయలు, మరో దుకాణంలో 50000విలువ చేసే సరుకులు, మరో దుకాణంలో 4000రూపాయలు చెర్రీ గురైనట్లు బాధితులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి బాధితుల వివరాలు సేకరించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద కుటుంబాల్లోని పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో వారు ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదని ధ్యేయంతో ప్రభుత్వం విద్యా దీవెన లాంటి పథకాలను అమలు చేస్తున్నందున ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాలను,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 2023 - 24 ఆర్థిక సంవత్సరం నకు సంబంధించి 34,169 మంది విద్యార్థులకు సుమారు రూ. 23.84 కోట్లను ప్రభుత్వం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందడంలో ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులు సంయుక్తంగా విద్యార్థులకు మెగా చెక్కును అందజేశారు.

## విడపనకల్లులో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పర్యటన



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలో ఉరవకొండ ఎమ్మెల్యే, టిడిపి నేత, పిసిసి చైర్మన్ పయ్యావుల కేశవ్ పర్యటించారు. శుక్రవారం సాయంత్రం 4గంటలకు విడపనకల్లు వచ్చిన ఆయనకు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తామని తెలిపారు. చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేసుకుందామని అందుకు టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చిన్న మారయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట
## భారీగా అన్నదాన కార్యక్రమం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం తెల్లవారుజాము నుంచి వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ హెూమ కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వేలాదిమంది భక్తులకు ఆలయ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సాయిరత్న ఆసుపత్రి పై చర్యలు తీసుకోండి

మొదటి పేజీ తరువాయి

నాయకులు శుక్రవారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్వి దేవిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. సాయి రత్న ఆసుపత్రి యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని గతంలో కూడా వారిపై ఫిర్యాదు చేసిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి దాపురించిందని వారు ఆరోపించారు. జిల్లాలోని కల్లూరు గ్రామానికి చెందిన చిదంబరి వరలక్ష్మి దంపతులకు అవసరం లేకపోయినా శస్త్ర చికిత్సను చేసి ఆరోగ్యశ్రీ ద్వారా డబ్బులు కాజేసారని వారు ఆరోపించారు. బుధవారం ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపితే బాధితులపైనే కేసు పెట్టాలని నాటకం ఆడి పోలీస్ స్టేషన్ క వెళ్లిన దొంగ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నాటకం చేస్తూ ప్రజల ప్రాణాల హరించేలా వ్యవహరిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిదంబరి, వరలక్ష్మి రామన్న, వెంకటేశులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగాపురం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులచే డ్రిప్పు వైర్లకు నిప్పు
### రూ.1.5లక్షల రూపాయలు నష్టం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ రంగాపురం గ్రామంలో గురువారం రాత్రి పది గంటల సమయంలో రైతు పాండురంగారెడ్డి తన ఇంటి పైన గవర్నమెంట్ సబ్సిడీ ద్వారా పొందిన 31డ్రిప్ వైర్ల కట్టలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినారని, మంటలు ఎగిసి పడటం గమనించి రైతు పాండురంగ రెడ్డి మరియు ఇతర గ్రామస్తులు కలిసి నీటితో మంటలు అర్పడం జరిగింది. మిద్ది పైన ఉన్న 31 డ్రిప్ వైర్ కట్టలులో కొన్ని పూర్తిగా మరికొన్ని పాక్షికంగా కాలిపోయి పనికి రాకుండా ఉన్నాయని, దాదాపు 1.5లక్షల రూపాయలు నష్టం కలిగిందని, ఈ విషయంపై రైతు పాండురంగారెడ్డి న్యాయం చేయమని కోరుతూ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ శివ తెలిపారు.

# జేఎన్టీయూ అనంతపురముకు నాక్ ఏ గ్రేడ్

మొదటి పేజీ తరువాయి



విసి ప్రొఫెసర్ శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ సి శశిధర్, డైరెక్టర్ సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ నాక్ బృందం యూనివర్సిటీ పరిధిలో పర్యటించి అనేక అంశాలను నిశితంగా పరిశీలించారని వారి సంతృప్తికర అంశంతో యూనివర్సిటీ ఒక మంచి ఘనతను సాధించిందని తెలిపారు. 80 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన జేఎన్టీయూ దేశవ్యాప్తంగా ప్రత్యేకతను చాటుకోవడం గర్వకారణమని వారు కొనియాడరు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతటి ఘనత సాధించిన నేపథ్యంలో ఇందులో ప్రతి ఒక్కరి కృషి ఉందని వారు కొనియాడారు. నాక్ బృందం పరిశీలించిన అనేక అంశాలను ప్రత్యేక విభాగాలుగా చేసుకొని వాటిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చామని వారు తెలియజేశారు. ఏడాదిన్నర నుంచి పూర్తి సమర్థతతో ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేశామని తెలియజేశారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన యూనివర్సిటీ అయినప్పటికీ నాక్ అక్రిడిటేషన్ కోసం 2023 ఫిబ్రవరిలో దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. గతేడాది డిసెంబర్ 30న వారి నుంచి తమకు పిలుపు అందిందన్నారు. వాటి కోసం ప్రత్యేకంగా మూడు ప్రత్యేక మాక్ విజిట్లను కూడా తాము సృష్టించి వారి ఆదేశాల ప్రకారం ప్రతి అంశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం ద్వారానే యూనివర్సిటీకి ఈ అవకాశం లభించిందని వారు తెలియజేశారు. దీనికి విశేషంగా కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అంశానికి సంబంధించి మరింత గ్రేడును సాధించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఎన్నికల కోసం అన్ని విధాలా సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు – 2024 కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఓటరు చేర్పులు, మార్పులకు, తొలగింపులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులన్నింటినీ దాదాపు పరిష్కరించామన్నారు. పెండింగ్ ఉన్న వాటిని వేగంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎపిక్ కార్డుల జనరేషన్ కు సంబంధించి జిల్లాకు వచ్చిన కార్డులను ఎలాంటి పెండింగ్ లేకుండా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పన చేపట్టడం పూర్తి చేశామన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలకి సంబంధించి డెత్ ఓటర్లు, డబల్ ఎంట్రీలు, తదితర వాటిని అన్ని పరిష్కరిస్తున్నామన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. వచ్చేవారంలో బిఎల్ఓలు, మిగిలిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతోందని తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల కోసం నోడల్ అధికారులను నియమించామన్నారు. జిల్లాలో ఎన్నికల కోసం అన్ని విధాలా సన్నద్ధం కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు జి.వెంకటేష్, వి.శ్రీనివాసులు రెడ్డి, రాణి సుస్మిత, ఈఆర్ఓలు శిరీష, రాంభూపాల్ రెడ్డి, కరుణకుమారి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ సెల్ సీనియర్ అసిస్టెంట్ శ్యాముల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ధ్వజమెత్తారు. కళ్యాణదుర్గం తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఉపాధ్యాయ సంఘం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లు సమస్యల పట్ల నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంకు కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు శుక్రవారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమంలో అయన మాట్లాడుతూ మీ ఉపాధ్యాయ, ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు మా టిడిపి నేత లోకేష్ బాబు టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పరిష్కరించాడనికి సిద్ధంగా ఉన్నారని.. నియోజకవర్గం తరపున భవిష్యత్ లో మా మద్దతు కూడా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ భవనం నిర్మాణం లో అసంపూర్ణగా ఉన్న విషయం ఉపాధ్యాయులు మా దృష్టికి తెచ్చారాని,




వీలు అయిన్నంత త్వరగా భవనం పూర్తి చేసి ఇస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఉపాధ్యాయ ఉద్యోగులతో సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు.

### ఉపాధ్యాయుల సమస్యలు

# తక్షణమే పరిష్కరించాలి

**ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక పెన్షనర్ల పట్ల ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిరసనగా ఏపీటీఎఫ్ నాయకుల ధర్నా**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ ధోరణికి నిరసనగా ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహులు, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ లు నిరసన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంవద్ద జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక పెన్షనర్ల పట్ల ప్రభుత్వం నిరంకుశ ధోరణితో అవలంబిస్తూ నిర్లక్ష్యం చేస్తూ ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వంపై మండిపడ్డారు. పాత బకాయిలు వెంటనే విడుదల చేయాలని 30% ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని 117జీవోను రద్దుచేసి సిపిఎస్ అమలు చేయాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని ప్రధాన డిమాండ్లతో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం చేపట్టామని ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మేనిఫెస్టోలో ఉద్యోగులతో స్నేహ భాగంగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారమే కర్తవ్యం గా పనిచేస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చాక ఉన్న సమస్యలు తీర్చకపోగా కొత్త సమస్యలను సృష్టించి పాఠశాలలు విలీనం పేరుతో వేలాది ఉపాధ్యాయ పోస్టులను వేలాది పాఠశాలలను కనుమరుగయ్యేలా కుట్రతో గ్రామీణ విద్యా వ్యవస్థను చిన్న భిన్నం చేసిందని ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన 35వేల కోట్ల రూపాయలను దారి మళ్లించి తీవ్ర అన్యాయం చేసిందని ఈ సందర్భంగా వారు ప్రభుత్వం పై మండిపడ్డారు. అదేవిధంగా అన్ని రకాల బకాయిలైన డిపిఎఫ్ లోన్లు ఏపీజే ఎల్ఐ లోన్లు సరెండర్ లీవ్ ఇన్కాస్మెంట్లు తదితర పరిష్కత సమస్యలన్నింటిని తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు, జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు డి ప్రభాకర్, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పెద్దన్న గౌడ్, గౌరవ సలహాదారు బి వెంకటేశులు, జిల్లా ఉపాధ్యక్షులు బి బొమ్మయ్య, జిల్లా కార్యదర్శి బి చెన్నకేశవ, రాష్ట్ర కౌన్సిలర్లు జీ పాత్ర రెడ్డి, టి కృష్ణ, డి తిప్పేస్వామి, ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు కే నరేష్, జిల్లా అకాడమిక్ కమిటీ కన్వీనర్ పి రవికుమార్, జిల్లా జీవో కమిటీ కన్వీనర్ బాల రామ మోహన్, 6 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, రమేష్, మంజునాథ్, రామకృష్ణ, విజయ్, మురళి, తిమ్మప్ప, ప్రభాకర్, అక్కులప్ప, నాగరాజు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## చీకలగుర్కి గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2'

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలం చీకలగుర్కి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమంను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిపి కరణం పుష్పావతి మాట్లాడుతూ దాదాపు ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేయడంతో పాటు, నేడు ప్రజల ఆరోగ్యస్థితులు కూడా మెరుగుపరుస్తున్నాడని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకొని, ఆయురారోగ్యాలతో



జీవించాలను ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రజలంతా స్వాగతించి, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సత్యబాబు, ఎంపిటిసి కొత్తపల్లి సురేఖ, వైద్య బృందం, వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సార్..సార్..టికెట్ ఎవరికి?

మొదటి పేజీ తరువాయి

పరిటాల శ్రీరామ్ ధర్మవరం టిడిపి ఇన్చార్జిగా కొనసాగుతుండగా గోనుగుంట్ల సూర్యనారాయణ బిజెపిలో కొన సాగుతున్నారు. అయితే గోనుగుంట్ల తనకున్న పలుకుబడితో టిడిపి తో పాటు అలయన్స్‌లో బిజెపి తరఫున టికెట్ దక్కించుకోవడానికి తన కత్తికి రెండు వైపులా పదును పెట్టడం వల్లే ధర్మవరం రాజకీయం రసకందాయకంగా మారింది.

### నువ్వా..నేనా!!

2014లో టిడిపిఎమ్మెల్యేగా పనిచేసిన గోనుగుంట్ల సూర్యనారాయణ 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత టిడిపిని వీడి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి ఫ్యాక్షన్ నేపథ్యమున్న ధర్మవరానికి టిడిపి నాయకుడు లేకపోవడం తో చంద్రబాబు పరిటాల కుటుంబానికి ధర్మవరం టిడిపి బాధ్యతలు అప్పజెప్పారు. అప్పటినుంచి పరిటాల శ్రీరామ్ బాధ్యతలు తీసుకొని సంస్థగతంగా పార్టీని బలమైన క్యాడర్ గా తీర్చిదిద్దడంలో పాటు కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీకి గట్టి పునాదులు వేశారన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. పరిటాల రవి హయాం నుంచి ఆ కుటుంబానికి ధర్మవరంలో అనుచర వర్గం బలంగానే ఉంది. ధర్మవరంలో ఫ్యాక్షన్ రూపుమాపి ప్రశాంత ధర్మవరంగా మార్చడంలో పరిటాల రవి కృషి చేశారన్న అభిప్రాయం ఇప్పటికీ ఇక్కడ ప్రజల్లో నెలకొంది. అదే బాటలో పరిటాల శ్రీరామ్ కూడా ధర్మవరాన్ని తనకు బలమైన వర్గంగా మార్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి తరఫున శాసనసభ్యునిగా చూడాలని తన తండ్రి అభిమానించే ధర్మవరానికి ప్రాతినిధ్యం వహించాలన్న ఆశయంతో టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

### పావులు కదుపుతున్న గోనుగుంట్ల..

గోనుగుంట్ల సూర్యనారాయణ కూడా బిజెపిలో ఉన్నా టిడిపి టికెట్ దక్కించుకొని ధర్మావరంలో మరోసారి పోటీకి దిగాలని తనదైన శైలిలో పావులు కదుపుతుండడమే కాకుండా ఎలాగైనా టికెట్లు దక్కించుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తుండడంతో టికెట్ ఎవరికి దొరుకుతుందో అన్న ఉత్కంఠ జిల్లా ప్రజల్లో నెలకొంది. గోనుగుంట్ల కూడా ఎమ్మెల్యేగా ధర్మవరం లో శాంతి భద్రతలు తీసుకురావడంతో పాటు కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను తీసుకురావడంలో ఆయన కృషి మరువలేనిదని పలువురు బాహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు కూడా పార్టీలకు అతీతంగా అందజేస్తూ అందరూ మెచ్చిన నేతగా ప్రజలు ఇప్పటికీ ఆయన సేవల

### 1జిటిఎల్ 19 : ను చర్చించుకోవడం విశేషం.

ఇప్పటివరకు టిడిపి జనసేన మిత్రపక్షంగా వచ్చే ఎన్నికల్లో పోటీకి సన్నద్ధమవుతుండగా బిజెపి కూడా మిత్రపక్షంలో చేరుతుందనే ప్రచారం ఉపందుకోవడంతో గోనుగుంట్లకు మరింత బలాన్ని చేకూర్చినట్లయితే పలువురు వ్యక్తం చేస్తున్నారు. పరిటాల గోనుగుంట్ల కుటుంబాలకు అర్థఅంగబలాల్లో ఎవరికి ఎవరు తీసిపోని విధంగా ఉండడం అనంత ఉమ్మడి జిల్లాలో ధర్మవరం పేరు ప్రత్యేకతను చాటుకుంటుంది. ఉమ్మడి జిల్లాలో ఎక్కడికెళ్లిన ఏ ప్రాంతానికి వెళ్లిన ధర్మవరం సీటు పైనే చర్చోప చర్చలు జరుగుతుండడం వెనుక బలమైన రెండు కుటుంబాలు సీటు కోసం పోటీపడుతుండడమే. టికెట్ విషయంలో జోరుగా పందాలు కూడా సాగుతున్నాయంటే ధర్మవరానికి ఉన్న ప్రత్యేకత ఏమిటో తెలుస్తోందని చెప్పవచ్చు.

### ఎత్తుకు పైఎత్తుల్లో ఆ రెండు కుటుంబాలు..

వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ దక్కించుకోవడానికి పరిటాల గోనుగుంట్ల కుటుంబాలు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ తమదైన శైలిలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. పరిటాల కుటుంబం రాప్తాడు ధర్మవరం రెండు చోట్ల ఇంచార్జ్ బాధ్యతలు స్వయంగా చంద్రబాబు నాయుడు ఇచ్చారని అందులో భాగంగా ధర్మవరం టికెట్ విషయంలో తమకు స్పష్టమైన హామీ ఇచ్చారని పరిటాల వర్గం ధీమా వ్యక్తం చేస్తుండగా రాష్ట్రంలో ఒక కుటుంబానికి ఒకటే టికెట్ కావున మా నేతకే టిడిపి కానీ మిత్రపక్షమైతే బిజెపి తరఫున కానీ ఖచ్చితంగా సీటు దక్కించుకుంటామని గోనుగుంట్ల వర్గం ఘంటాపథంగా చెబుతోంది. వీరిద్దరిలో ధర్మవరం టికెట్ దక్కించుకునే వారు ఒక వీరునిగా అభివర్ణించే పరిస్థితి ధర్మవరంలో నేడు నెలకొంది. టిడిపి టికెట్ దక్కించుకోవడమే ఒక విజయంగా ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ హైదరాబాద్, విజయవాడలో మకాం వేసి టికెట్ కోసం పూర్తిస్థాయిలో రంగంలోకి దిగినట్లు సమాచారం. ధర్మవరం టికెట్ ఇవ్వకపోతే రాప్తాడు పై కూడా అనాసక్తి చూపే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అవసరమైతే రాప్తాడునైనా వదులుకుంటాం కానీ ధర్మవరాన్ని మాత్రం వదలడానికి సిద్ధంగా లేమని సంకేతాలిస్తున్నట్లు తెలుస్తోంది. అంతే స్థాయిలో గోనుగుంట్ల సూర్యనారాయణ కూడా టికెట్ దక్కించుకోవడానికి అన్ని వైపుల నుంచి పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇరు కుటుంబాల మధ్య టికెట్ పోరాటంలో ఎవరు విజేతలుగా నిలుస్తున్నారనేది వేచి చూడాలి మరి.



## తెదేపాతోనే బడుగు బలహీన వర్గాల సంక్షేమం

### వెలుగొండ గ్రామంలో వైకాపా నుంచి తెదేపా లోకి చేరిక

### పసుపు కండువాతో పార్టీలోకి ఆహ్వానించిన తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల జీవితాలు మెరుగుపడతాయని తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని వెలుగొండ గ్రామానికి చెందిన 16కుటుంబాలు శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. పయ్యావుల శ్రీనివాసులు స్వగృహం పెద్ద కౌకుంట్లలో ఆయన వారికి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక తెదేపా లోకి చేరినట్లు తెలిపారు. పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ కార్యకర్తలకు తెదేపా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెదేపా అధికారంలోకి వస్తే చంద్రబాబు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాల ద్వారా అందించే లబ్ధిని ప్రజల్లో విస్తృతం చేయాలని తెలిపారు. మహిళలు, నిరుద్యోగులు, రైతులు అన్ని వర్గాల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలను తెదేపా అమలు చేయనున్నట్లు గ్రామస్థాయి నుంచి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తెదేపా లోకి చేరిన వారిలో వన్నూరు స్వామి, మహేంద్ర, పవన్, ఎన్నప్ప, అంజి, ప్రభాకర్, నాగరాజు, చాబాల సిద్ధప్ప, ఓబులేసు, సిద్ధప్ప, నరసింహులు, ఓబులేసు, మునిస్వామి, చిన్న ఎన్నప్ప, నాగేంద్ర, ఓబులేసు ఉన్నారు.

### పేద విద్యార్థుల చదువులకు కొండంత అండ

## జగనన్న విద్యా దీవెన

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** కృష్ణా జిల్లా పామర్రు నుంచి శుక్రవారం జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ను బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్ పర్సన్ రిజ్వాన్, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి రసూల్, మైనార్టీ సంక్షేమ శాఖ ఎడి రామసుబ్బారెడ్డి, ఆయా శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి 40 వేల 6 మంది విద్యార్థులకు సంబంధించి 36,260 మంది తల్లులకు రూ.29.08 కోట్ల లబ్ధి కలగడం జరిగిందని పేర్కొన్నారు. అందులో ఎస్ సి సంక్షేమం కింద 7,104 మంది విద్యార్థులు ఉండగా, 6,440 మంది తల్లులకు సంబంధించి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాలకు రూ.4.69 కోట్లను జమ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ టి సంక్షేమం కింద 1,635 మంది విద్యార్థులు ఉండగా, 1,454 మంది తల్లులకు రూ.1.15 కోట్ల లబ్ధి కలగడం జరిగిందని తెలిపారు. బిసి సంక్షేమం కింద 19,968 మంది విద్యార్థులు ఉండగా, 17,957 మంది తల్లులకు రూ.13.94 కోట్ల లబ్ధి కలగడం జరిగిందని తెలిపారు. కాపు సంక్షేమం కింద 2,298 మంది విద్యార్థులు ఉండగా, 2,170 మంది తల్లులకు రూ.1.84 కోట్ల లబ్ధి కలగడం జరిగిందని తెలిపారు. ఈబిసి కింద 4,987 మంది విద్యార్థులు ఉండగా, 3,561 మంది తల్లులకు రూ.4.69 కోట్ల లబ్ధి కలగడం జరిగిందని తెలిపారు. ముస్లిం మైనారిటీ కింద 3,907 మంది విద్యార్థులు ఉండగా, 3,561 మంది తల్లులకు రూ.2.70 కోట్ల లబ్ధి కలగడం జరిగిందని తెలిపారు. క్రిస్టియన్ మైనారిటీ కింద 107 మంది విద్యార్థులు ఉండగా, 96 మంది తల్లుల ఖాతాలకు 0.07 లక్షల రూపాయల లబ్ధి కలగడం జరిగిందని తెలిపారు.

జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం అందించడం జరుగుతోందని, క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం ఆయన వెంటనే చెల్లించడం జరుగుతోందన్నారు. అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కృష్ణా జిల్లా పామర్రు నుంచి బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఫీజు రీయింబర్స్మెంట్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి అర్హులైన విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫీజు రీయింబర్స్మెంట్ ను అందించడం ఎంతో గొప్పదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, పేద విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు రూ. 29.08 కోట్ల మెగా చెక్ ను జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, తదితరులు పంపిణీ చేశారు.

## పౌష్టికాహార భద్రతకు పెద్దపీట

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** పౌష్టికాహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని సూర్య నగర్ లో ప్రజా పంపిణీ వ్యవస్థలో రాగిపిండి పంపిణీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో పౌష్టికమైన బియ్యంతో పాటు రాగులు, జొన్నలు, ఫోర్టిఫైడ్ గోధుమపిండి సరఫరా చేయబడుతోందన్నారు. రాగులకు వినియోగదారుల్లో మంచి డిమాండ్ ఉందని, ప్రభుత్వము రాగి పిండి ప్యాకెట్ల రూపంలో 11 రూపాయలకే అందుబాటులోకి తెస్తోందని, రాగులను ప్రాస్సింగ్ చేసి పిండి ఆడించి ప్యాకింగ్, రవాణా చేసేందుకు అయ్యే ఖర్చులను మాత్రమే రేటుగా నిర్ధారించారన్నారు. మార్చి 1వ తేదీ నుంచి ప్రభుత్వం రెగ్యులర్ పిడిఎస్ కింద ఉన్న బియ్యం కార్డుదారులందరికి ఒక కేజీ బియ్యానికి బదులుగా రాగి పిండిని కిలో 11 రూపాయలకే పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో రాగిపిండి 40 రూపాయలు పైనే పలుకుతుండగా, ప్రభుత్వం లబ్ధిదారులకు కిలో 11 రూపాయలకే పంపిణీ చేయనుందన్నారు. రాగి పిండి వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయన్నారు. జిల్లాకు 6,67,268 కేజీల రాగి పిండిని కేటాయించడం జరిగిందని, అనంతపురం అర్బన్ మండలానికి 58,356 కేజీలు మరియు అనంతపురం రూరల్ మండలానికి 41,842 కేజీల రాగి పిండిని కేటాయించడం జరిగిందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అందిస్తున్న రాగిపిండిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఓ శోభారాణి, సిఎస్డిటి దుర్గాప్రసాద్, కార్డుదారులు పాల్గొన్నారు.

## విస్తరించకుంటే.. ఇక్కట్లే..!

### ఇరుకు రోడ్లతో వాహనదారుల ఇబ్బందులు

### పట్టించుకోని పాలకులు, అధికారులు



**పెద్దవడుగూరు, పామిడి (మేజర్ న్యూస్) :** పామిడి పట్టణం సెకండ్ బాంబేగా పేరుగాంచింది. పామిడికి జిల్లాలోని పలు మండలాల నుంచి వస్త్ర వ్యాపారం కోసం రోజూ వందల సంఖ్య వాహనాలలో వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. పట్టణం ప్రజలతో నిత్యం కిటకిటలాడుతూ ఉంటుంది. పట్టణం కూడా రోజురోజుకు విస్తరిస్తోంది. వాహనాల సంఖ్య కూడా నానాటికి పెరుగుతోంది. పట్టణంలోని ఒకటి, రెండు రోడ్లు మినహా మిగిలినరహదారులు అన్నీ ఇరుకుగానే ఉన్నాయి. పెరుగుతున్న జనాభా, వాహనాలకు అనుగుణంగా రోడ్లు లేవన్నది వాస్తవం. పటణానికి ప్రధాన రహదారైన బీసీసీరోడ్డు రోజు రోజుకూ కుచించుకుపోతోంది. ప్రతినిత్యం ఈ రోడ్డుపై వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ సంబవిస్తోంది. పోలీసులు చలానాలు విధిస్తూ నియంత్రణ చేస్తున్నారు. అయినప్పటికీ రోడ్లు ఇరుకుగా ఉండడం వల్ల సాధ్యపడడంలేదు. బీసీసీ రోడ్డుపై షాపు యజమానులు ముందు వరకూ షెడ్లు వేయడంతో పాటువారి షాపుల ముందు తోపుడు బండ్లకు అద్దెకు ఇవ్వడంతో రోడ్డు మరింత కుచించుకుపోయింది. సుమారు 90-110 అడుగుల బీసీసీ రోడ్డు కేవలం 40 అడుగులు కూడా లేకపోవడం విశేషం. షాపు యజమానులు రోడ్డుపై పెట్టుకున్న తోపుడు బండ్ల యజమానులతో నెలకు రూ.6వేలు నుంచి రూ.10వేలు అక్రమంగా వసూళ్లు చేస్తూ వాహనదారులు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులను కలుగజేస్తున్నారు. షాపులకు వచ్చిన కొనుగోలు దారులు రోడ్డుపైనే ద్విచక్ర వాహనాలు, కార్లు నిలిప డంతో తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ప్రతి రోజూ వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీ కొంటూ ప్రమాదాలు చోటుచేసుకుం టున్నాయి. ఇలా అకారణంగా వాహన దారులు ఘర్షణ పడాల్సి వస్తోంది. దీనికి తోడు చిన్నారులకు వాహనాలను ఇవ్వడం తో మరింతగా ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్నారులు ఆకతాయిగా అధిక వేగం గా వెళ్లడం ఆ వాహనాల వేగంను అదుపుచేయలేక ప్రమాదాలు జరిగిన సంఘట నలు కోకొల్లలు. ఇలా ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. తోపుడు బండ్లు, ఆటోలు రోడ్డుపైనే పెట్టుకొని వచ్చి పోయే వాహనాలు అడ్డం తీయండంటూ వాగ్వివాదానికి దిగుతున్నారు. ఇలా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ పోలీసులపై అసహనం వ్యక్తంచేస్తున్నారు. పట్టణంలోని బీసీసీ రోడ్డుపై టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి నాగిరెడ్డి కాలనీ వరకూ ఇదే పరిస్థితి నెలకొంది. ఎద్దులపల్లి సర్కిల్, మంజూ థియేటర్ సర్కిల్, హనుమాన్ థియేటర్ సర్కిల్, వాల్మీకి సర్కిల్, నెహ్రూ నగర్లో పరిస్థితి మరింత ఝుఠిలంగా ఉంది. నెహ్రూనగర్ లో రెండు ప్రముఖ పాఠశాలలున్నాయి. దీనికి తోడు ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. ఇక్కడ నిత్యం రద్దీగానే ఉంటుంది. ఆటోల యజమానులు ఆటోలను రోడ్డుపై ఇష్టారాజ్యంగా వది లేయడంతో పాదాచారులకు, ద్విచక్ర వాహనదారులకు మరింత ఇబ్బంది నెలకొంది. బీసీసీ రోడ్డు కుచించుకుపోవడంతో పట్టణంలోకి ఆర్టీసీ బస్సులు రావాలంటే భయ పడుతున్నారు. ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని చాలా ఆర్టీసీ బస్సులు జాతీయ రహదారిపైనే వెళ్తున్నాయి. దీంతో ప్రయాణికులు ఎదుర్కొంటు న్నారు. ప్రయాణికులు ఆర్టీసీ అధికారులతో వాదనకు దిగాల్సిన దుస్థితి దాపురించిం ది. ఇప్పటికైనా బీసీసీ రోడ్డుపై తోపుడుబండ్లు, ఆటోలను నివారించి వాహనదా రులు, ప్రయాణికులు, పాదాచారుల ఇక్కట్లు తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని సన్మానించిన ఆలయ సభ్యులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఆలయ సభ్యులు శుక్రవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని శాలువా కప్పి సన్మానించారు. శుక్రవారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల రమేష్ బాబు, బొంబాయి రమేష్ నాయుడు తో పాటు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఆమిద్యాలలో 'బాబు షూరిటీ... భవిష్యత్తు గ్యారంటీ'



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, కార్యదర్శి జంగడి గోవిందు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ హాజరవుతారని చెప్పారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి భవిష్యత్తు గ్యారెంటీ పథకాల గురించి ఎమ్మెల్యే కేశవ్ ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో సమయాభావం తక్కువగా ఉన్నందున శాలువలు, పూలమాలలతో సత్కారం లాంటి సంస్కృతిని అభిమానులు, పార్టీ శ్రేణులు విడనాడాలని పార్టీ మండల కమిటీ గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెదేపా జనసేన మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని మండల పార్టీ కన్వీనర్ విజయభాస్కర్, కార్యదర్శి జింగిడి గోవిందు కోరారు.

## ఎస్సీ హాస్టల్లో సౌకర్యాలు బాగున్నాయి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని అరవింద్ నగర్ లో ఉన్న నెంబర్ 4 బాలికల హాస్టల్ లో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాల కొరత లేదని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న పేర్కొన్నారు. శుక్రవారం ఆయన హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో సమస్యలపై ఆరా తీశారు. దాదాపుగా 120 మంది విద్యార్థులు వసతి గృహంలో ఉంటున్నారని,.ఇక్కడ విద్యార్థులను విచారించిన కమిటీ సభ్యులకు అన్ని రకాల సౌకర్యాలు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని, తాగునీరు ప్యూరిఫైడ్ వాటర్ అందిస్తున్నారని ,టాయిలెట్లు, శుభ్రంగా ఉన్నాయని,మెనూ ప్రకారం రోజువారి ఆహారం అందిస్తున్నారని మాకు ఎలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు లేవని కమిటీ సభ్యులకు విద్యార్థులు తెలిపారు. అనంతరం ఎల్లన్న మాట్లాడుతూ విద్యార్థులకు అసౌకర్యాలు ఉన్నాయని ఇటీవల కొందరు ప్రచారం చేయడం సరైనది కాదని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ నగేష్ ,బంగి ఓబులపతి, ఎమ్మార్పీఎస్ నాయకుల శీన తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు

అగళి మేజర్ న్యూస్: స్థానిక ఆదర్శ పాఠశాలల్లో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు సజావుగా జరిగాయి. ఈ సందర్భంగా మొదటి రోజు తెలుగు



పరీక్షలను రాస్తున్న విద్యార్థులను తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ లు పరిశీలించారు. రొళ్ళ మురళి జూని యర్ కాలేజ్ విద్యార్థులు, రోళ్ళ కస్తూరి బా గాంధీ పాఠశాల నుంచి మరియు అగలి మోడల్ స్కూలు, అగలీ కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులు, అగళి గుప్తా జూనియర్ కళాశాల నుండి మొత్తం 138 మంది పరీక్షలను రాయాల్సి ఉండగా 6 మంది తెలుగు సబ్జెక్టుకు గైరు హాజరైనట్లు, ఒకేషనల్ జనరల్ ఫౌండేషన్ కోర్సు నుండి 24 మందికి 24 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసర్ మహమ్మద్ జాఫర్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో మొత్తం 186 మంది నేడు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫీసర్ గ మడకశిర గవర్నమెంట్ కాలేజ్ ఇంగ్లీష్ లెక్చరర్ మహేష్ ఉన్నారు

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి : కదిరి డిఎస్పి



తనకల్లు, మేజర్ న్యూస్: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కదిరి డిఎస్పి శ్రీలత సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మల్రెడ్డిపల్లి, కోటపల్లి, అద్దానంపల్లి, బాబీ నాయక్ తండ, గుర్రంబైలు తదితల గ్రామా ల్లోని పోలింగ్ బూతు లను సందర్శిం చారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాల న్నారు. ఎస్పై ధరణి బాబు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు సార్.. మడకశిరలో టిడిపిని బతికించండి

### - నియోజకవర్గ అభ్యర్థిని మార్చండి యూనిట్ ఇన్చార్జిల డిమాండ్

మడకశిర మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో పార్టీ విజయం నల్లేరు మీద నడకలా వున్న తరుణంలో మీ అనాలోచిత సర్వే నివేదికల ఆధారంగా నిర్ణయంతో పార్టీ పరిస్థితి నేడు స్ట్రేచ్చర్ పడున్నదని బతికించండి అంటూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు నియోజక వర్గంలో వుంటున్న యూనిట్ ఇంచార్జ్ లు హితవు కోరారు. నియోజక వర్గ టిడిపి అభ్యర్థి సునిల్ ను మార్చాలంటూ శనివారం పార్టీ కార్యాలయం లో 47 మంది యూనిట్ ఇన్ చార్జిలు విలేఖరుల సమావే శంలో దిమాండు చేసారు. అభ్యర్థి సునీల్ కుమార్ నీ మార్చకపోతే యూనిట్ ఇంచార్జులు మూకుమ్మడిగా రాజీనామాచేయడానికిసిద్దంగా ఉన్నామన్నారు. అభ్యర్థి సునీల్ కుమార్ ఎంపిక పట్ల పార్టీ అధిష్టాన అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పునరాలోచించాలని లేనిప క్షంలో గెలిచే అవకాశన్ని చేజేతు ల కోల్పోవల్సి వస్తుందన్నారు. గడిచిన 5 సంవత్సరాలు మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు ప్రస్తుత అభ్యర్థి సునిల్ పార్టీకి గాని పార్టీ సభ్యులను దూరంగా వుంటు పాలక ఎమ్మెల్యే తోను కాంగ్రెస్ కీలక నేతలతో నిత్యం టచ్ లో వుంటువచ్చిన వారికి అభ్యర్థిత్యం కట్టబెట్టి గతంలో హైటెక్ బాబు ఖ్యాతి గడించిన మీరు ఎట్లా లోటెక్ పని చేసారని మండి పడ్డారు. అభ్యర్థిని మార్చని పక్షంలో పార్టీ పదవులకు, పార్టీకి రాజీనామా చేయడానికి వెనకాడబోమని తెల్చి చెప్పారు.



## ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని మిస్సమ్మ కాలనీ పరిధిలోని జీసస్ నగర్ నందు ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఓబులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటింటికి వెళ్లి నీటి నిలువలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ నీటి నిలువలపై దోమలు గుడ్లు పెట్టకుండా మూతలు ఉంచు కోవాలని లేదా నీటి నిలువలను గుడ్డతో కప్పి ఉంచాలని తెలియజేశారు. ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలలో పాత డబ్బాలు, పాత టైర్లు, గాజు సీసాలు, ప్లాస్టిక్ వస్తువు లు,తాగి పడవేసిన గ్లాసులు, కొబ్బరి బోండాలు మొదలగునవి లేకుండా శు భ్రంగా ఉంచుకోవాలని కోరారు.నీటి వనరుల ను అన్నింటిని వారానికి ఒకసారి శుభ్రపరచు కొని తడి ఆరిన తర్వాత కొత్త నీటితో నింపుకొని మూతలు ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది దోమ జీవిత చరిత్రను, దోమల వల్ల వచ్చే జబ్బుల గురించి, వాటి నివారణ చర్యల గురించి నిరంతరం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశిం చారు. సహాయ మలేరియా నివారణ అధికా రి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటి కిటికీలకు, తలుపులకు జాలి బిగించుకోవా లని, సూర్యాస్తమయ సమయం నందు ఇంటిలోనికి దోమలు రాకుండా కిటికీలు, తలుపులు పూర్తిగా మూసుకోవాలని, మురుగునీటి కాలువలలో చెత్తాచెదారం పడవేయకుండా నీరు ఎలాంటి అడ్డంకి లేకుండా ప్రవహించేటట్లు సహకరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అనం తపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్వైజర్లు నూరు భాష, శ్రీధర్ మూర్తి, మిస్సమ్మ కాలనీ ఆరోగ్య కార్యదర్శి బోగతి పద్మావతి, వాలంటీర్లు శ్రీ బాలాజీ, గులబ్బా పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో దూసుకెళ్లాలి

### - జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దిన్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రత్యేక గుర్తింపును తెచ్చుకోవాలని జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొద్దిన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని శారద మున్సిపల్ ఉన్నత పాఠశాల, నేతాజీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన పరీక్షల మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారిని పరీక్షల కోసం ఆల్ ది బెస్ట్ అంటూ ప్రత్యేకంగా దీవించారు. రానున్న పరీక్షలలో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో తమ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థికి తాను సాధించే లక్ష్యం కోసం పదవ తరగతి అత్యంత కీలకమనే విషయాన్ని తెలుసుకొని ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని కోరారు. విద్యార్థులకు తన వంతు సహకారాన్ని ఎప్పుడు అందిస్తానని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా 600 మంది విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా మెటీరియల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, జాఫర్, గోపాల్, రామకృష్ణ, సుధాకర్, చిరంజీవి, గౌస్ పీర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ

### - 20వ వార్డులో పర్యటించిన టిడిపి కౌన్సిలర్స్



తాడిపత్రి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ శుక్రవారం కృష్ణాపురం 9వ రోడ్డు 20 వవార్డు లో పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ 20వార్డులో పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీప్రవేశపెట్టిన మహాశక్తి పథకం క్రింద ప్రతి ఒక్క మహిళకు 18 నుండి 59 సంవత్సరాల వరకు సంవత్సరానికి 15 వేలు , యువతకు నిరుద్యోగ భృతి క్రింద ప్రతి నెల 3 వేలు రూపాయలు, అందిస్తామని అలాగే 20 లక్షల ఉద్యోగాలు యువతకు, తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15 వేలు,,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం అని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైస్ చైర్మన్ లు సరస్వతి, రహీమ్, కౌన్సిలర్ విజయకుమార్, తలారి అరుణ, రమాదేవి, రేష్మ పర్వీన్, రసూల్ బి, లక్ష్మీదేవి ,శేక్షావలి, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల సచివాలయం వద్ద మండల వైద్యాధికారిని కల్పనా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం నిర్వహిం చారు. పలువురు వైద్య నిపు ణులు విచ్చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారినీ కల్పనా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు మంచి అవకాశం అని అనేక రకాల వైద్య పరీక్షలును అందుబా టులోకి తెచ్చి అవ సరం అయినా వారిని మెరుగైన వైద్యం కోసం పంపబడునీ.402 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం అయినా మందులు సలహాలు సూచనలు అందించారనీ. ఈ అవకాశం ను సద్వి నియోగం చేసుకోవా లని కోరారు. సర్పంచ్ బికారిసాబ్ కార్యదర్శి గంగాధర్, సి.ఎచ్ వో రామచంద్రా రెడ్డి, సూపర్ వైజర్ సుధాకర్, నిర్వహిం చారు. ముఖ్య ఏ.ఎన్.యం ఈశ్వ రమ్మ, ఎం.ఎల్.ఎచ్.పి గాయత్రీ, తస్లమ్, మాధురి, హరిత, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, శ్రీనివా సులు రెడ్డి, లాబ్ టెక్నీషియన్ శంకర్, ఫార్మసీస్ట్ చిన్నయ్య. వనజమ్మ , డీ.ఈ.వో భార్గవి, ఆశా కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్‌సీపీలో చేరిన 250 టీడీపి కుటుంబాలు

**- ప్రతి ఒక్క కార్యకర్తకు తోడుగా వుంటా..**
**-పరిగి కార్యకర్తల సమావేశంలో మంత్రి ఉషాశ్రీచరణ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెత్తందార్లపై యుద్దానికి మేము కూడా సిద్ధమే అంటూ శుక్రవారం పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రంలోని బీరప్ప దేవస్థానం కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో భాగంగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేవి ఉషాశ్రీచరణ్ నాయకత్వంలో పరిగి మండల పరిధిలోని పరిగి, కొడిగెనహళ్ళి, మోద పంచాయతీలకు చెందిన సుమారు 250 కుటుంబాలు వారు టీడీపీ పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరుతున్న ప్రతీ ఒక్కరినీ సాదరంగా మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కేవలం మన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనతోనే సాధ్యమని నమ్మి, రాష్ట్రంలో ప్రతి గడపకు అందుతున్న సంక్షేమ పథకాలను, ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి ఆకర్షితులై పరిగి మండల పరిధిలోని పరిగి, కొడిగెనహళ్ళి,మోదా పంచాయతీలకు చెందిన 250 కుటుంబాలు వారు టీడీపీ పార్టీను వీడి మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం చాలా ఆనందంగా వుందన్నారు. మన పెనుకొండ నియోజకవర్గంలో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు ఎల్లవేళలా అండగా వుంటానని భరోసా ఇచ్చారు. ఎన్ని జండలు జత కట్టి వచ్చినా రాబోవు ఎన్నికలలో మనమందరం కలిసికట్టుగా సమిష్టిగా పనిచేస్తూ మన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల పల్లకి మోస్తున్న మన సీఎం సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని పిలుపునిచ్చారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించా

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, నవరత్నాల పేరిటన వచ్చిన సంక్షేమ పథకాలను అర్హత గలవారందరికీ కూడా విధిగా అందించామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ భారీ మెజార్టీనే లక్ష్యంగా చేసుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి బూత్ కమిటీ సభ్యులు గ్రామస్థాయి నాయకులు వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు.. అంతేకాకుండా నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు కూడా చేయని అభివృద్ధి పనులను తాను చేసి చూపించానని తెలిపారు. నియోజకవర్గంలో రూ.5,677 కోట్లతో అభివృద్ధి పనులు చేశానని, అంతేకాకుండా నియోజకవర్గంలో 1,04,305 కుటుంబాలు ఉంటే వాటిలో 97,244 కుటుంబాలకు అంటే 93 శాతము వరకు ఇళ్లకు రూ.3,024 కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ధర్మవరం వచ్చినప్పటి నుంచి గ్రామాలలో ఫ్యాక్షన్ రూపుమాపడం జరిగిందన్నారు.. కేవలం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపుకు తీసుకెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వందలాదిమంది బూత్ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## మాలో విభేదాలు లేవు..

**- టిడిపి నాయకులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అధికార పార్టీ వైసిపి చిల్లర రాజకీయాలు మానుకోవాలని గోరంట్ల మండలం టిడిపి నాయకులు పేర్కొన్నారు. టిడిపి అధిష్టానం నియోజకవర్గ అభ్యర్థిగా సవితమ్మ ను ప్రకటించడంతో మాలో విభేదాలు ఉన్నాయని అనవసరమైన పోస్టింగులు పెడుతూ కొందరు వైసీపీ పార్టీలోకి రండి అని ఫోన్ ద్వార పిలుస్తున్నారని అన్నారు. అలాంటి వైసిపి వారు వారి చిల్లర రాజకీయాలు మానుకోవాలని టిడిపి నాయకులు, కార్యకర్తలు అంతా ఒక కుటుంబమని కలసికట్టుగా జిల్లా అధ్యక్షుడు బికె. పార్థసారథి, పెనుకొండ అభ్యర్థి సవితమ్మ ఆధ్వర్యంలో భారీ మెజార్టీతో పెనుకొండ నియోజకవర్గంతో టీడీపీ గెలుస్తుందని అన్నారు.

## కాపుల అభివృద్ధికి కృషి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** కాపుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కాపునాడు నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి అంవింద్ ( రంగా) తెలిపారు. తనను జిల్లా కమిటీ లో ఎన్నుకున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాల, శాలువాతో సత్కరించడం జరిగింది. బలిజలు అన్ని రంగాల్లో రాణించడానికి చొరవ చూపుతానని చెప్పారు.

## పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన తహశీల్దారు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల సబ్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గోరంట్ల తహశీల్దారు శుక్రవారం గౌనివరిపల్లి పంచాయతీ లోని పోలింగ్ స్టేషన్ సెనప్ప పల్లి, చలిమయ్యగారి పల్లి, గౌనివరిపాల్లి, కొండాపురం, కమ్మలవండ్లపల్లి, జక్క సముద్రం, వానవోలు పంచాయతీలోని జెడ్పి హై స్కూల్‌లో తనిఖీ చేశారు.

## గోనుగుంట్ల గెలుపే ధ్యేయం

**-మండల కన్వీనర్ అరవింద్ రెడ్డి**



**ధర్మవరం మేజర్ న్యూస్** మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని త్వరలో చేపడుతున్నామని అందుకు రూట్ మ్యాప్‌ను కూడా తయారు చేశామని బిజెపి మండల కన్వీనర్ చిగిచెర్ల అరవింద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గోనుగుంట్ల వ్యక్తిగత కార్యాలయం నందు ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో అరవింద్ రెడ్డి , రేగాటిపల్లి చిలకం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మా నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ ధర్మవరం ఎమ్మెల్యేగా పోటీ చేయడం ఖాయమన్నారు. ఈ పోటీలో భారీ మెజార్టీతో గెలిపించడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గోనుగుంట్ల సూర్యనారాయణ ఎమ్మెల్యేగా ధర్మవరానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రజలు తిరిగి ఆశీర్వదించడానికి ఎదురుచూస్తున్నారన్నారు. ధర్మవరం మండల వ్యాప్తంగా ఓటర్లను అభ్యర్థించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రెండు మూడు రోజుల్లో ఎన్నికల ప్రచారాణికి అన్ని సిద్ధం చేసినట్లువారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గోట్లూర్ కట్టుబడి వెంకటేష్, అప్ప స్వామి బిల్వంపల్లి నారాయణస్వామి, మల్లేనిపల్లి రాజు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు పేట తేజ, భాష, దర్శనమల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనకు మంగళం పాడుదాం

**-పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమందేపల్లి మండలం, పరిగి మండలంకు చెందిన తెలుగుదేశం, జనసేన నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమావేశం నిర్వహించారు. అనంతరం సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి నియోజకవర్గం ప్రశాంతమైన వాతావరణం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అవుతుందని సవితమ్మ అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పాలనకు మంగళం పాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రజలంతా ఒకటే నినాదంతో టీడీపీ జనసేన పార్టీలో ఉమ్మడి అభ్యర్థుల ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. . జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ కుమార్ రాష్ట్ర చేనేత విభాగం సభ్యులు ఎర్రిస్వామి, నియోజకవర్గ నాయకులు రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి శివ, సోమందేపల్లి, పరిగి, మండలాలకు చెందిన జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## దానగుణాన్ని అందరూ అలవర్చుకోవాలి

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సతీమణి సుప్రియ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దానము అనే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సతీమణి సుప్రియ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివానగర్ లోని బచ్చు నాగంపల్లి శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ఈ నెల 8వ తేదీన జరగబోవు కళ్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమానికి తన వంతుగా ఒక లక్ష రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ వారికి ఎమ్మెల్యే సతీమణి సుప్రియ నగదును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, ప్రతి మనిషి సేవా గుణాన్ని అలవర్చుకొని నగదు దానం చేయాలని తెలిపారు.అనంతరం ఆలయ రథోత్సవ కమిటీ నిర్వాహకులు, వేముల జయరాం రెడ్డి, ఉక్కిసిల గోవిందు, సుప్రియ కు కృతజ్ఞతలను తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ కబడి పోటీలకు విద్యార్థి ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి కబాడీ సీనియర్ పోటీలకు ధర్మవరం పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పి శ్రీనివాసులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఫిబ్రవరి 29వ తేదీన బద్దలపల్లి ఆర్డిటి క్రీడా మైదానంలో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా సెలక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థి ఈనెల 8వ తేదీ నుంచి పదవ తేదీ వరకు నెల్లూరులోని కొవ్వూరులో జరిగే 71 వ అంతరాష్ట్ర సీనియర్ కబాడీ పోటీలకు అనంతపురం జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రస్థాయి కబాడీకి ఎంపికైన శ్రీనివాసులు ను ప్రిన్సిపాల్ తో పాటు ఫిజికల్ డైరెక్టర్ ఆనందు, అధ్యాపకులు చిట్టెమ్మ, శమీవుల్లా, కిరణ్ కుమార్, గోపాల్ నాయక్, భువనేశ్వరి, స్వామి, పుష్పావతి, సౌజన్య లక్ష్మి, కళాశాల విద్యార్థులు, అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

### సేవా కార్యక్రమాలు

## మానవతా విలువలను పెంచుతాయి

**-ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నజీర్,**
**శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సేవా కార్యక్రమాలు మానవతా విలువలను పెంచుతాయని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్, శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మందికి భోజనపు ప్యాకెట్లను వైద్యులు, సిస్టర్ల చేతులు మీదుగా పంపిణీ చేశామని శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ భోజన పంపిణీ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్ లను కూడా పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు దాసరి తులసమ్మ భర్త వెంకట స్వామి వారి సహాయ సహకారాలతో నిర్వహించడం పట్ల వారు సంతోషాన్ని, కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి ఆసుపత్రి వైద్యులు నర్సులు, సిబ్బంది తరపున సూపర్డెంట్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# అగళి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవం



అగళి మేజర్ న్యూస్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అగళి గ్రామానికి చెందిన గర్భిణి జ్యోతికి రెండవ కాన్పులో ఆడబిడ్డకు సుఖంగా ప్రసవించినట్లు స్టాఫ్ నర్స్ అంబుజా తెలిపారు.బిడ్డ బరువు 3 కేజీల నూరు గ్రాములు ఉందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. గర్భిణీ కుటుంబీకులు నిరుపేద కావడంతో ప్రసవ వేదన పడుతూ ఉండగా ఆశా వర్కర్ లక్ష్మి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ చేసినందున కుటుంబీకులు ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కావున మండల ప్రజలు ముఖ్యంగా గర్భిణీలు కాన్పుల కోసం అగళి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను పొంది సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. అగళి ప్రభుత్వ ఆసుపత్రి 24 గంటలు పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద, స్టాఫ్ నర్స్ అంబుజా, పీహెచ్ఎన్ లక్ష్మీదేవి, సూపర్వైజర్ జయమ్మ,ఆశ వర్కర్ లక్ష్మి, అటెండర్ ఇంద్రాణి ఉన్నారు.

# బిజెపి అభివృద్ధికి కృషి : బార్ ఇంతియాజ్ అహ్మద్

నల్లచెరువు, మేజర్ న్యూస్ :



భారతీయ జనతాపార్టీ అబివృద్ధికి కృషి చేస్తామని కదిరి నియోజ కవర్గ ఎన్నికల కమిటీ ఇంచార్జి బార్ ఇంతి యాజ్ అహ్మద్ అన్నారు. నాపై నమ్మకం ఉంచి నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గు బాటి పురందేశ్వరికి, రాష్ట్రమైనార్టీ మోర్చా అధ్యక్షులు బాజికి, జిల్లా అధ్యక్షులు శేఖర్ కు, రాష్ట్రజిల్లా నాయ కులకు ధన్యవాదాలు తెలిపారు.

# ముస్లిం మైనార్టీ మోర్చా జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా యస్.దస్తగిరి బాష



నల్లమాడ, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ముస్లిం మైనార్టీ మోర్చా జిల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ గా నల్ల మాడ మండలం లోని రెడ్డిపల్లి పంచాయితీ పరిధిలోని తిప్పయ్య గారిపల్లి గ్రామానికి చెందిన యస్. దస్తగిరి భాష ఎంపికయ్యారు. అనంతరం శ్రీ సత్య సాయిజిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్. నజురుల్లా, శ్రీ సత్య సాయిజిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి,బిజెపి హిందూ పురం పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ సాదిక్ భాష, బిజెపి నాయకుల కలిసి శుక్రవారం ఆయనకు నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా మైనార్టీ మోర్చా అసెంబ్లీ కోఆర్డినేటర్ యస్. దస్తగిరి భాష మాట్లాడుతూ గతంలో నల్లమాడ మండల బిజెపి మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా,ప్రస్తుతం మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాము పని చేయడం జరిగిందని,అందుకే బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నన్ను గుర్తించి ఎన్నికల సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా మైనార్టీ మోర్చా అసెంబ్లీ కోఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పగిం చారని ఆయన తెలిపారు.అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం పాటుపడతానని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నన్ను గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు జిల్లా అధ్యక్షులుకు,బిజెపి నాయకులకు,ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అరుణ్‌కుమార్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు




కదిరి, మేజర్ న్యూస్ : ఎన్ వై కె వారి సహకారంతో అరుణ్ కుమార్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వివేకానంద డిగ్రీ, పీజీ విద్యార్థులకు శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహించారు. మరో రెండు రోజులపాటు క్రీడా పోటీలు ఉంటాయని గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రామ లింగారెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొ న్నారు.

# నేడు పుట్టపర్తిలో టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస్ :పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో (శనివారం)ఉదయం 10.30 గంటలకు నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. పెనుకొండ నియో జకవర్గంలో ఈనెల 4న టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన, టీడీపీ ఎన్నికల శంఖారా వం ,టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి వాటిపై ఈ సమావేశంలో చర్చి స్తారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి మండలంలోని బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్ ఛార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు టిడిపి అనుబంధ రంగ సంస్థల సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్ర తినిధులు, టిడిపి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమా నులు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని అయన కోరారు.

# వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ సమక్షంలో పార్టీలోకి చేరిక



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్ రెడ్డి కార్యాలయంలో శుక్రవారం తనకల్లు మండలం ఈతోడు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వారు కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిఎస్ మ క్బూల్ అహ్మద్ సమ క్షంలో వైసిపి లోకి చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మ క్బూల్, మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ లు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బి ఎస్ మక్బూల్ మాట్లా డుతూ పార్టీలో చేరిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. అలాగే రాష్ట్రంలో కనుమరు గవుతున్న టిడిపిని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఈతోడు గ్రామ ప్రజ లకు స్వాగతం చెబు తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకా లకు ఆకర్షితులై పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని రెండవ సారి అధికారం చేపట్టే లా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారికి సూచించారు. అదేవి ధంగా గుజిరీకి వెళ్లే సైకిల్ గుర్తును వదిలి చల్లదనాన్ని ఇచ్చే ఫ్యాన్ గుర్తుపై ప్రతి ఒక్కరు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయి న నన్ను, హిందూ పురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ ని గెలిపిం చాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో రమణరెడ్డి, రమేష్, మహేష్, శంకరప్ప, సోముశేఖర్, ఉత్తప్ప, జయరాం, మారప్ప, నరసింహులు ,అంజినప్ప, చిన్న బావన్న, గణేష్, నరసింహులు, నరేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి శివారెడ్డి, షాన్వాజ్, అశోక్ వర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రజానేతకు పట్టం కట్టండి..

**- రాజకీయ అనుభవం, సమర్థవంతమైన నాయకుడు కందికుంట**
**- ముమ్మరంగా కందికుంట యశోదాదేవి ఎన్నికల ప్రచారం**



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజక వర్గం లో సమర్థవంతమైన నాయకుడు, రాజకీయ చైతన్యం కలిగిన నేత, 20 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఏకైక నాయ కుడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట్ ప్రసాద్ అని, త్వరలో జరిగే ఎన్ని కల్లో కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్ర సాద్ ను గెలిపించా లని ఓటర్లను కంది కుంట యశోదాదేవి కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కందికుంట యశోద దేవి కదిరి పట్టణంలోని 4 వార్డు నందు ప్రచారం నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రకటించిన హామీల కరపత్రాలు అందజేస్తూ.. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమం త్రిగా చంద్రబాబు నాయుడుని కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ అత్య ధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను అభ్య ర్థించారు. ప్రచార కార్య క్రమంలో ఇంటింటికి వెళ్లిన కందికుంట యశోదా దేవిని ప్రజలు ఎదురొచ్చి స్వాగతం పలికారు. కందికుంట యశోదా దేవి ఆప్యా యతగా పలకరిస్తూ... సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకట ప్రసాద్ నాయకత్వాన్ని బలపరచాలని ఓటర్లను కోరారు. కందికుంట వెంకట ప్రసాద్ ను 20 సంవ త్సరాలుగా మీ అన్నగా ఆదరిస్తున్నారని.. ఆదరణతోనే కందికుంట వెంకటప్రసాద్ ప్రజా నేతగా కొనసా గిస్తున్నారని, ఎమ్మెల్యే గా గెలిపిస్తే మరింతగా సేవ చేయడంతో పాటు మీ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపుతారని, నియోజ కవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. వచ్చే ఎన్నికలు ఎంతో కీలకమైనవని తెలుగుదేశం పార్టీ గెలుపుతోని భవిష్యత్తు అని అందు కోసమే ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్ర సాద్ ను, ముఖ్యమం త్రిగా చంద్ర బాబు నాయుడిని గెలిపిం చాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. కార్య క్రమం లో పట్టణ అధ్య క్షులు డైమండ్ ఇర్ఫాన్, మోపురిశెట్టి చంద్రశేఖర్ ,గంగయ్య, పాల ఆంజనేయులు, హమద్ అలీ, శ్రీనివాసులు, విశ్వనాథ్, నాగప్ప, రాఘవ, నాగభూ షణం, గంగ రత్నమ్మ , ఫరీదా, సుశీల ప్రమీల ప్రేమలత, ఐటీడీపీ మన్సూర్, జునైద్, పవన్ జనసేన నాయకులు కిన్నెర మహేష్ పాల్గొన్నారు.

# ఓటు హక్కును యువత సద్వినియోగం చేసుకోవాలి

**– స్వీప్ నోడల్ అధికారి శివ రంగ ప్రసాద్**

పుట్టపర్తి మేజర్ న్యూస్: శక్తివంతమైన ప్రజాస్వామ్యం, దేశాభివృద్ధిలో ఓటు ఎంతో కీలకమైనదని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, స్వీప్ నోడల్ అధికారి శివరంగ ప్రసాద్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద యువ విద్యార్థులకు స్వీప్ కార్యకలాపాలలో భాగంగా ఈవీఎం, ఓటు హక్కు వినియోగంపై చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువ ఓటర్లను ఉద్దేశించి స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ 2024 జనవరి 1 నాటికి18 సం" లు కలిగిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు పొందిన తర్వాత దానిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది చాలా శక్తివంతమైనదని అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడంలో మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తిని ఎన్నుకోవడానికి ఓటు హక్కు ఎంతో కీలకమన్నారు. వచ్చే ఎన్నికలలో యువత తమ ఓటు హక్కును వినియోగించు కోవడంతో పాటు మంచి నేతలను ఎన్నుకొని వారిని చట్టసభలకు పంపాలని పిలుపునిచ్చారు. జిల్లాలో కొత్త ఓటర్ల సంఖ్య పెరిగి 100%పోలింగ్ నమోదు జరిగే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# 'పది' విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ



కదిరి, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న 10 తరగతి పరీక్షల సందర్భంగా ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలు ర గురుకుల పాఠశాల విద్యార్థులకు పరీక్ష కిట్స్ ను శుక్రవా రం అధ్యక్షుడు మూడే రవినాయక్ పంపిణీ చేశారు. తాత బ్రహ్మ సహకారంతో పాఠశాలల చదువుతున్న 32 మంది విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు వెంకటరమణ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ఎన్. రెడ్డివారి పల్లికి చెందిన రంజాన్ భాష (38)గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. కూలి పనులు నిమిత్తం వ్యవసాయ పనులకు పోయి తిరిగి వస్తు కొత్త కుంట సమీపన ఒక్కసారిగా కింద పడిపోవడంతో స్థానిక గ్రామస్తులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమా రులు, ఒక కుమార్తె గలరని తెలిపారు.

# 3న ఉచిత వైద్య శిబిరం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన ఫ్యామిలీ కేర్ హాస్పిటల్ వారు ఆధ్వర్యంలో ఈ నెల 3న తేదీన మండల కేంద్రంలోని స్టేట్ బ్యాం క్ సమీప ఆవరణలో 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి మహమ్మద్ ముస్తఫా తెలిపారు. శిబిరంలో జ్వరాలు కీళ్లనొప్పులు, అలర్జీ, ఆయాసం, ఆస్తమా, నరాలు, కిడ్నీ, పక్షవాతం వ్యాధులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒడిసి మండల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి కోరారు.

# నిండు ప్రాణానికి రెండు చుక్కలు..

- 3న జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో - విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పిలుపు నేడు నగరంలో భారీ ర్యాలీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నిండు ప్రాణానికి రెండు చుక్కలు ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఇన్చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీన జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 2,79,980 లక్ష్యంగా చేసుకున్నామని తెలియజేశారు. మూడవ తేదీ జిల్లాలోని అన్ని పల్స్ పోలియో కేంద్రాలలో కార్యక్రమాన్ని ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందన్నారు. 0 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారుల అందరికీ పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు ఇప్పటికే



3,80,000 డోసులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఆదివారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నాలుగు ఐదు తేదీలలో ఇంటింటి సర్వే చేపట్టి మూడవ తేదీ వేయించుకొని చిన్నారులకు పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని తెలిపారు. దీనికోసం 6,42,170 ఇళ్ళను ఆరోగ్య సిబ్బంది సందర్శిస్తారని తెలిపారు.

## నేడు నగరంలో ర్యాలీ

ఈనెల మూడవ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం నగరంలో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్చార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్లు పిలుపునిచ్చారు. ర్యాలీ ఉదయం 8 గంటలకు స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు కొనసాగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. పల్స్ పోలియో విజయవంతమే లక్ష్యంగా ర్యాలీ కొనసాగుతుందని వారు వెల్లడించారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# అమడగూరు మండలంలో టిడిపికి గట్టి ఎదురుదెబ్బ!

## - ఎమ్మెల్యే దుద్దుకుంట సమక్షంలో వంద కుటుంబాలు టిడిపి నుంచి వైసీపీలో చేరిక..

**అమడగూరు, మేజర్ న్యూస్ :** అమడగూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి గట్టు ఎదురుదెబ్బ తగిలింది మండలంలోని బాలప్ప గారి పల్లి, సానే వారిపల్లి, గువ్వలపల్లి గ్రామాల నుంచి దాదాపు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని పుట్టపర్తి శాసనసభ్యులు, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హిందూపూర్ పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి 100 కుటుంబాలు చేరడం విశేషం.

తొలుత బాలప్ప గారి పల్లి గ్రామం లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపూర్ పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ సమక్షంలో తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే దుద్దుకుంట సాదరంగా ఆహ్వానించి వైఎస్ఆర్సిపి పార్టీలోకి కాండవాలు వేసి పార్టీలకి సాదరంగా ఆహ్వానించారు. మండలంలోని బాలప్ప గారి పల్లి, సానేవారి పల్లి, గువ్వలపల్లి ఈ మూడు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ పూర్తిగా కనుమరుగైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపూర్ పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు కు ప్రజల ఆకర్షితులై వైఎస్ఆర్సిపి పార్టీలోకి వందలాదిగా చేరుతున్నారని వారు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిందిగా వారు



కోరారు. అలాగే పుట్టపర్తి శాసనసభ్యులుగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ని, హిందూపూర్ ఎంపీగా బోయ శాంతమ్మ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని వారు ప్రజలకు పిలుపుని చ్చారు.

తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరినవారు బాలప్ప గారి పల్లి గ్రామం నుంచి నారాయణమ్మ, అంజనమ్మ, గౌరమ్మ, సుభద్రమ్మ, శారద, సునీత, మౌనిక, కళావతి, రామంజలమ్మ, భవనమ్మ, శాంతమ్మ, లలితమ్మ, అశ్విని, కాంతమ్మ, వెంకట రమణమ్మ, బండి నాగభూషణ, రామ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, రామచంద్ర, అనిత, వెంకటేష్, సోమశేఖర్, భయ్యా రెడ్డి, రవిచంద్ర రెడ్డి, రామకృష్ణ, ఆదినారాయణ, గువ్వలపల్లి గ్రామం నుంచి బి హరి ప్రసాద్, సి అంజనప్ప, జి రామకృష్ణ, మల్లప్ప, ఎం వెంకట రమణ, రామకృష్ణ, రామయ్య, నరసింహులు, కే అంజన్నప్ప, ఆర్ లక్ష్మీనారాయణ, జి వెంకట రమణ, సానే వారి పల్లి గ్రామం నుంచి పి రామచంద్ర, పి రమేష్, పి జయప్ప, పిరవి, ఈ నారాయణస్వామి, నాగరాజు, క్రిష్టప్ప, శ్రీనివాసులు, చంద్ర, రెడ్డి శేఖర, వీరెడ్డి సేకర, వెంకటరమణ, టైలర్ నారాయణప్ప, జే వెంకటరమణ, శంకరమ్మ, రమణమ్మ, గోవిందమ్మ, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొన్న ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : కృష్ణా జిల్లా పామర్రులో విద్యా దీవెన నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం జమా కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ , ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి , అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో పోలీసులు చర్యలు చేపట్టారు. డీఎస్పీలు, సి.ఐ లు రహదారులపైకి వచ్చారు. విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు చేపట్టారు. జిల్లా సరిహద్దుల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేసి కర్నాటక నుండి జిల్లాలోకి ప్రవేశించే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసు అధికారులు గ్రామాల బాట పట్టారు. గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి సమస్యలను మొగ్గ దశలో తుంచేందుకు కృషి చేస్తున్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. గ్రామాలలో అందరూ సోదరభావంతో మెలగాలని... గ్రామాల ప్రశాంతతకు అందరూ సహకరించాలని కోరారు. పోలింగు స్టేషన్లను పోలీసు అధికారులు సందర్శించి అక్కడ ఉన్న ప్రాథమిక సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్తు, టాయ్లెట్స్, తదితరాలను పరిశీలించారు.



# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

## - గ్రంథాలయం సంస్థ చైర్మన్ ఎల్. ఉమాదేవి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఉద్యోగులకు "సమాచార హక్కు చట్టం" పై అవగాహన సదస్సును సంస్థ చైర్మన్ ఎల్. ఉమాదేవి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సమాచార హక్కు పరిరక్షణ సంఘం , జిల్లా అధ్యక్షులు, ఏ వన్నూరప్ప, ప్రముఖ రచయిత కంబదూరి షేక్ నబిరసూల్, మానవతా రక్తదాతల సంఘం కన్వీనర్ తరిమల అమర్నాత్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్.ఎమ్.మోహన్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రంథాలయాలకు సమాచారం హక్కు చట్టం పై అవగాహనా పెంపొందించుకొనే అమూల్యమైన పుస్తకాలైన "సమాచారం హక్కు చట్టం -2005(పూర్తి వివరణలు ", "సమాచార హక్కు చట్టం కరదీపిక", "సంక్షేమ పథకాలు స్వరూప స్వభావాలు", "ప్రజాస్వామ్య పరిరక్షనే ధ్యేయముగా సమాచార హక్కు చట్టం", "భారత రాజ్యాంగం - కనీస అవగాహనా", "డా:అంబేద్కార్ చరిత్రిక ఉపన్యాసాలు" అను పుస్తకములను విరాళముగా అందచేశారు. ఎ.హొన్నూరుప్ప మాట్లాడుతూ సమాచార చట్టం పై ప్రతివక్కరు కనీస అవగాహన పెనుచుకోవాలని తెలియజేసారు. నబిరసూల్ మాట్లాడుతూ ప్రజలకు - అధికా



రులకు మధ్య వారధి గా సమాచార హక్కు చట్టం పనిచేస్తుందని తెలిపారు. తరిమల అమర్నాథ్ రెడ్డి ప్రతి వక్కరు రక్తదానం చేయాలని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ మాట్లాడుతూ ప్రతి గ్రంథాలయములోనూ సమాచార హక్కు చట్టం పై రచించిన ఈ పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచి అవగాహనా పెంచాలని తెలిపారు. ఎల్. ఎమ్. మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రంథాలయములోనూ సమాచారం హక్కు చట్టం కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన గ్రంథాలయ ఉద్యోగులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొని విజయవంతం చేశారు.

టిడిపిని గెలిపించి

# రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు నివ్వండి

**-ప్రచారంలో టిడిపి నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్** అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని టిడిపి నాయకులు కమతం కాటమయ్య బీరే గోపాల్ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను టిడిపి వైపు ఆకర్షించడంలో తమదైన శైలిలో వినూత్న ప్రచారానికి నాంది పలికారు. ప్రధానంగా టిడిపి ప్రభుత్వం వస్తే ప్రజలకు మేలు చేకూరే అభివృద్ధి సంక్షేమ ఫలాలను వివరిస్తూ అందుకు షూరిటీ బాండ్లను కూడా ఇంటింటికి అందజేశారు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పేద ప్రజల కోసం సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం కూడా అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. దానికి పని కల్పిస్తే ఒకరి మీద ఆధారపడకుండా ధైర్యంగా బతికే అవకాశం ఉంటుందన్నారు. ఇది అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను తొలగించే బాధ్యత టిడిపి దేని అన్నారు. రైతు చేనేతలు రాష్ట్రంలో మొదటి రెండు స్థానాల్లో ఉన్నారని వారందరికీ ఉపాధి బాట కల్పించడంతోపాటు రాయితీలు ఇవ్వడం ద్వారా వారు వృత్తిలో కొనసాగడానికి వీలవుతుందన్నారు. జనసేన టిడిపి కలిసి పోటీచేసి ప్రతి ఒక్కరిని ధనవంతులను చేయడమే వీరి ప్రధాన అజెండాను అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా చితికిపోయిందన్నారు. ఎవరికి వారు రాష్ట్రంపై పడి దోచుకు తినడం వల్ల రాష్ట్రం అప్పులు పాలు అయిందన్నారు. ఆ అప్పులన్నీ మనమీదనే పెట్టడం వల్ల దోచుకుంటే మనం వారు దోచుకున్న డబ్బులను మనము చెల్లించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క ఓటరు ఆలోచించి రాష్ట్రం కోసం కష్టపడే నాయకుడైన చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు పరిసే సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, బొట్టు కిష్ట, మదన సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సవితమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం



**-పరిగి మండలం నుంచి తరలి వచ్చిన జనసైనికులు**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సవితమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని పరిగి మండలం జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరిగి మండల జనసైనికులు తరలివచ్చి సవితమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీ శివ మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా సవితమ్మను నారా చంద్రబాబు నాయుడు నియమించడంతో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి అలాగే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెనుకొండలో సవితమ్మని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పెనుగొండ కోటలో టిడిపి, జనసేన జెండాలు ఎగరేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల నాయకులు హనుమంతు, విష్ణు కుమార్, చంద్రశేఖర్, రామంజినప్ప, నరేష్, చంద్రశేఖర్, శివశంకర్, భాస్కర్, నారాయణస్వామి, బాలు, మూర్తి, శ్రీరామ్, వీర మహిళ కావేరి, శ్రీదేవి, జనసేన సైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి

# జగన్‌కు బుద్ధి చెబుదాం

**-ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరదరాజులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** దళిత గిరిజనుల సంక్షేమ పథకాలను రద్దు చేసి మనల్ని మరింత ఆర్థిక ఇబ్బందులకు గురిచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడించి తమ సత్తా ఏమిటో నిరూపించుకుంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటిపల్లి వరదరాజులు పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత గిరిజనులకు ఇచ్చే పథకాలన్నీ రద్దు చేస్తుంటే అధికార పార్టీలో ఉండే దళిత గిరిజనుల శాసనసభ్యులు. ఎంపీలు మినిస్టర్స్ ఏమి చేస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాలకు వస్తున్న పథకాలు కూడా రద్దు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డినీ, అడిగేదమ్ము లేనప్పుడు మీరు ఎందుకు పదవుల్లో ఉండాలి రాజీనామా చేసి బయటికి రావాలని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీలందరికీ ఈసారి ఎన్నికలలో మేలు చేకూర్చే వారినే ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వ అయామ్ లో దళిత గిరిజనులను దాదాపు2747 మందిని పొట్టన పెట్టుకున్నారని వీళ్ల చావుకు,సీఎం, బాధ్యత వహించల్సి ఉంటుందన్నారు. దళిత గిరిజనులకు అందాల్సిన 27 సంక్షేమ పథకాలను అందకుండా చేయడం వల్ల ఆర్థికంగా మరింత కృంగిపోయే పరిస్థితి నెలకొందన్నారు. అన్యాయంగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని కార్పొరేషన్ బ్యాంకు రుణాలు కూడా రద్దు చేశారన్నారు. విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకోవడం పథకాన్ని నిర్వీర్యం చేసినట్లయితే అన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా నిరుద్యోగులను ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. ఏపీ స్టడీ సర్కిల్స్, అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ రద్దు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్,బుక్ బ్యాంక్ స్కీమ్ రద్దు. మెడికల్ సీట్ల భర్తీలో బి. క్యాటగిరి, సి. క్యాటగిరి సీట్లకు రిజర్వేషన్లు వర్తింప చేయకపోవడం దారుణమన్నారు.

## విద్యార్థి హేమంత్ కుమార్‌గౌడ్‌కు

# రూ.60వేలు ఆర్థిక సాయం అందజేత



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కర్ణాటక నాగేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న ఈడిగ గౌడ కుటుంబీకులు విజయలక్ష్మి మరియు ఎర్రిస్వామి దంపతుల కుమారుడు హేమంత్ కుమార్ గౌడ్ పుత్తూరు శ్రీ సిద్దార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ కాలేజీలో ఇసిఇ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఈ అబ్బాయికి ఆర్థికంగా కొంత ఇబ్బందిగా ఉన్న కారణంగా ఈడిగ కులస్తుల సహకారంతో శుక్రవారం రూ.60వేలు నగదును అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తన వంతు పాత్ర పోషించిన ఇ నాగేంద్ర టీచర్‌ను కుల పెద్దలు అభినందించడం జరిగింది. విరాళాలు ఇచ్చిన దాతల వివరాలు గోరంట్లకు చెందిన ఇ సాయి ప్రశాంత్ గౌడ్ మరియు డా ఇ నాగార్జున రూ.10,000లు, అనంతపురం రమేష్ గౌడ్ రూ.10,000లు, కొండాపురం వేణుగోపాల్ రూ.6,500లు, జిఆర్‌టి ఇ మహేశ్ రూ.6,000లు, గోరంట్ల ఇ నాగేంద్ర టీచర్ రూ.5.000లు, బుక్కపట్నం ఇ మారుతి రూ.5,000లు ధర్మవరం ఇ ఆంజనేయులు ట్రాక్టర్ డీలర్ రూ.5,000లు, పెనుకొండ రమణ ట్రాక్టర్ డీలర్ రూ.3.000లు, పాలసముద్రం ఇ నారాయణప్ప రూ.3,000లు, గోరంట్ల ఇ గిరిధర్ గౌడ్ రూ.2000లు, గుండ్లపల్లి వెంకటేశులు టీచర్ రూ.2.000లు, ఇ మదన్ మోహన్ టీచర్ రూ.1.000లు, ఇ పద్మ సాయి ప్రసాద్ రూ.1.000లు, ఇ క్రిష్ణ టైలర్ రూ.500లు, మొత్తం 60 వేల రూపాయలు ఇజి నాగభూషణం, జిఇడబ్ల్యుఎ ప్రసిడెంట్ రూ.5వేలు, ఇ నీళ్ల రమణ రూ.5వేలు ఫోన్ పే ద్వారా అందించడం జరిగింది.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సీఐ, ఎస్ఐ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఉరవకొండ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, స్థానిక ఎస్సై శివ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ మండల పరిధిలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు బెలుగుప్ప, బెలుగుప్ప తాండ, తగ్గుపర్తి, దుద్దేకుంట, గంగవరం, శీర్పి, రామసాగరం, కోనాపురం గ్రామాలలో తనిఖీ చేసి కేంద్రాలలో మౌలిక వసతులను ఎలా ఉన్నాయని తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై శివా పాల్గొన్నారు.

# మహిళలంతా టీడీపీ వైపే!!

**-ఎన్నికల ప్రచారంలో పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన**

**-రెండవ రోజు పరిటాల జ్ఞానకు అనూహ్య స్పందన**



**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రంలో మహిళలంతా టీడీపీ వైపు చూస్తున్నారని.. మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన తెలిపారు. ధర్మవరం పట్టణంలో రెండవ రోజు శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 38వ వార్డులోని కొత్తపేటలో ఆమె విస్తృతంగా పర్యటించారు. మహిళా కార్యకర్తలతో కలసి ఆమె ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్-6కు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ అందులో పథకాల గురించి వివరించారు. కాలనీల్లో ఆమెకు ఘన స్వాగతం లభించింది. చాలా చోట్ల హారతులు పట్టి స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళల వద్దకు వెళ్లి ఆమె మినీ మ్యానిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఈ పథకాలు కచ్చితంగా అమలు చేస్తారన్నారు. ముఖ్యంగా ప్రతి నెల మహిళలకు 1500ఆర్థిక సాయం, ప్రతియేట ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అలాగే ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం కింద ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా జ్ఞాన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పథకాలపై మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో మహిళల కోసం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిన ఘనత ఒక్క టీడీపీకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా చేనేత వర్గాలు పరిటాల శ్రీరామ్ ను ఎమ్మెల్యేగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. శ్రీరామ్ ఎమ్మెల్యే అవగానే తొలి ప్రాధాన్యం చేనేతల ఆత్మహత్యల నివారణ.. హ్యాండ్ లూమ్స్ పరిరక్షణ మీదనే దృష్టి పెడుతారని హామీ ఇచ్చారు. ఇప్పటికే శ్రీరామ్ దీనిపై ఒక ప్రణాళికతో ఉన్నారని.. ఇందుకు సాయం చేసేందుకు నారా లోకేష్ కూడా సిద్ధంగా ఉన్నారని పరిటాల జ్ఞాన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని బెలుగుప్ప గ్రామంలో ముగ్గురు వాలంటీర్లను అవులన్న గ్రామంలో ఇద్దరు వాలంటీర్లను సక్రమంగా విధులు నిర్వర్తించలేదని తొలగించడం జరిగిందని కానీ వీరు విధులు సక్రమంగా నిర్వర్తిస్తారని తెలుసు కొని ఎక్కడో పొరపాట్ల వల్ల సాంకేతిక లోపాల వల్ల తొలగించడం జరిగిందని, వాలంటీర్లు బాగా పనిచేస్తున్నారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వీరందరిని విధుల్లో తీసుకోవాలని నియామకాలు పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వాలంటీర్ల నియమాక పత్రాలను ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, ఎంపీడీవో సుబ్బరాజు ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి ఏవో దామోదరయ్య బెలుగుప్ప గ్రామానికి చెందిన వాలంటీర్లు లింగన్న, పవిత్ర, అనితకు అవులన్న గ్రామానికి చెందిన వెంకటేశులు, ఎర్రమ్మ నియామక పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సొంత చెల్లెలుకే న్యాయం చేయని జగన్..

# రాష్ట్ర ప్రజలకు ఎలా మేలు చేస్తాడు?

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్**: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సొంత చెల్లెలకే న్యాయం చేయలేదని, ఇక రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేస్తాడని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ప్రశ్నించారు. శుక్రవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 41వ రోజు అనంతపురం అర్బన్ నియోజక వర్గంలోని స్థానిక 20వ డివిజన్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై సమస్యలు తెలుసుకొని జనసేన టీడీపీలకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి మోసపు అపద్ధపు మాటలు నమ్మే పరిస్తితిలో ప్రజలు లేరని సొంత చెల్లెల్లే జగన్ ని నమ్మలేదని కుటుంబానికి మేలు చేయలేని జగన్ రెడ్డి రాష్టానికి ఏమి అభివృద్ధి చేస్తాడని కుటుంబ సభ్యుడైన వివేకనంద రెడ్డినే రాజకీయ లబ్ధికోసం పొట్టనపెట్టుకున్న నీచపు చరిత్ర జగన్ ది అని.. ఇది 2019 కాలం కాదని ప్రజలందరూ గ్రహించి జగన్ కు బుద్ధి చెప్పి జనసేన టీడీపీ పార్టీలకు ఓటు వేయడానికి సంసిద్ధులై ఉన్నారని. జనసేన టీడీపీ పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి వైపు నడిపే విధంగా ఉందని ఈ విషయాలన్నీ ప్రజలకు వివరంగా వివరిస్తున్నామని ప్రజలంతా సానుకూలంగా స్పందిస్తారని అన్నారు. వచ్చేది, సుపరిపాలన అందించేది ఉమ్మడి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముక్కోటి అంబికా చారిటబుల్ ట్రస్ట్ అధినేత జన్మదిన వేడుకలు

### – సర్వజన ఆస్పత్రి, అంధుల అనాధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ముక్కోటి అంబికా చారిటబుల్ ట్రస్ట్ అధినేత, జనసేన సీనియర్ నాయకులు దంపెట్ల శివ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తొలుత నగరంలోని ట్రస్టు కార్యాలయానికి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి దంపెట్ల శివతో కేక్ కట్ చేయించి పుష్ప గుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దంపెట్ల శివ కురుగుంటలోని అందుల అనాధాశ్రమంలో అనాధలకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు సర్వజన ఆస్పత్రి వద్ద రోగులకు, సహాయకులకు , యాచకులకు దాదాపు వందలాది మందికి దంపె ట్ల శివ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి అంబికా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. క్రీడల్లో రాణిస్తున్న పేద విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు, దుస్తులు, రవాణా సౌకర్యాల కోసం ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. సాయం కోసం ఎవరు ముక్కోటి అంబికా చారిటబుల్ ట్రస్టును ఆశ్రయించిన తగిన సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. అనాధాశ్రమాలలో వృద్ధులకు, అనాధలకు తరచూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, దుస్తులు పంపిణీ చేస్తూ వస్తున్నామన్నారు. భవిష్యత్తులో ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం సహాయ కార్యక్రమాలు చేపట్టి కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు.



## నవ్యాంధ్రటీచర్స్ అసోసియేషన్ కాలమాని ఆవిష్కరణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ 2024 సంవత్సర కాలమానిని శుక్రవారం జిల్లా విద్యాశాఖా కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రెండు నెలలు విద్యార్థులకు, టీచర్లకు అత్యంత కీలక సమయమన్నారు. ఉపాధ్యాయులు అందరూ ఈ కాలాన్ని జాగ్రత్తగా వినియేగించుకుని విద్యార్థులను పరిక్షలవైపు నడిపించాలని, సంఘాలు ఆ దిశగా ఉద్పాధ్యాయులంతా కృషిచేసే టట్లు చూడాలని నవ్వాంధ్రటీచర్స్అసోసియేషన్ నాయకులకు ఆమె సూచించారు. ఈ సందర్భంగా డీఈఓకు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భుక్యా జయరామ్ నాయక్ మాట్లాడుతూ జిల్లా విద్యా అభివృద్ధిలో ఎన్ టి ఏ ఎల్లప్పుడు ముందువరుసలొ ఉంటుందని, త్వరలో జరగబోయే పదవ తరగతి పరిక్షలకు ఛీఫ్ డిపార్ట్ మెంటల్ గా ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు,పాఠశాల సహాయకుల ను కూడ పరిగనలోకి తీసుకోవాలని,ఏద్దైన దీర్ఘకాలిక సమస్యలతో బాదపడుతున్న వారికి మినహాయింపుఇవ్వాల్లని కోరారు. జిల్లా ప్రధానకార్యదర్శి కాశి రవీంధ్రబాబు మాట్లాడుతూ జిల్లాలో అపరష్కృత సమస్యలైన తెలుగు ఆంగ్ల ,హింది సహాయకుల పదోన్నతులు కోర్టు కేసుల పేరుతో నిర్వహించకుండా ఉన్నారని, తక్షణమే బదిలీల ప్రక్రియను పూర్తి చేయడానికి తగిన చర్యలు చేపట్టి బదిలీ పొంది రీలీవ్ కాని ఆంగ్ల ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఏ రెండు జిల్లాలనాయకులు వెంకటరాముడు నాయ, వేణు, రాజునాయక్ ,శరత్ పోమర్ ,శ్రీరాములు,రమేష్ నాయక్ ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## భాదితుడిని పరామర్శించిన తెలుగు తమ్ముళ్ళు..



**మడకశిర మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనంలో వెళ్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గుర్తై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాదితున్ని శుక్రవారం తెలుగు తమ్ముళ్ళు వెళ్ళి పరామర్శించారు. మండల పరిధిలోని గంతలపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి పని నిమిత్తం సమీపంలో వుంటున్న పొరుగూరుకు ద్విచక్ర వానంలో వెళ్ళి తిరిగి వస్తు అదుపు తప్పి ప్రమాదవశాత్తు పడి హిందూపురం బాలాజి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తెలుగు తమ్ముళ్ళు సర్పంచ్ గంగమ్మ నాగరాజు, వీర క్యాతప్ప, పెద్ద మూర్తి, కదిరి నరసింహ,వార్డ్ మెం బెర్స్ నరసన్న, ప్రభాకర్ గౌడ్,కొండప్ప, శ్రీనివాస్ రెడ్డి ఆస్పత్రికి వెళ్ళి భాదితున్ని పరామర్శించారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి అభ్యర్థి

మడకశిర మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో వున్న టిడిపి అభ్యర్థి డాక్టర్ సునిల్ కుమార్ కు పార్టీ నాయకుడు వున్న ఫళంగా మృతి చెందాడని విషయం తెలుసుకొని బాదిత కుటుంబం నివాసం కు వెళ్ళి పరామర్శించారు. వివరాల్లోకి వెళ్ళితే మండల పరిధిలోని జమ్మనిపల్లి గ్రామానికి చెందిన పెద్ద గంగప్ప గారి నరసింహప్ప శుక్రవారంఉదయం గుండెపోటు రావడం తో మృతిచెందారు. ఈ సమ యంలో ఎన్నికల ప్రచారం లో వున్న టిడిపి అభ్యర్థి సునిల్ విషయం తెలుసుకొని బాది తుడి గ్రామానికి చేరుకొని బాదిత కుటుంబాన్ని పరామ ర్శించారు. ఈ సందర్భంగా మృతుడు నరశింహప్ప బౌతికాయంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల ను పరామర్శించి ధైర్యంగా ఉండండి అండగా ఉంటానని మనోధైర్యం నింపారు.



## మీ రాజకీయ భవిష్యత్తును పాతాళంలో తొక్కడానికి రాప్తాడు ప్రజలు సిద్ధం

### – ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై టిడిపి నాయకుల విమర్శ

అనంతపురం రూరల్ మేనేజర్ న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పవన్ కళ్యాణ్, పరిటాల కుటుంబం పై విమర్శలు చేస్తే మీ రాజకీయ భవిష్యత్తు పాతాళంలోకి తొక్కడానికి రాప్తాడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ని టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, వాల్మీకి సాధికార కమిటీ ఉపాధ్యక్షులు సాకే బ్రహ్మ హెచ్చరించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు నీవు ఎన్నికల్లో పోటీ చేయడానికి సొంత ఇల్లు కూడా అమ్ముకున్నామని ప్రజలకు నమ్మబలికి, ఇప్పుడు శ్రీమంతులమని చెప్పుకునే ప్రచారం చేసే రాప్తాడు నియోజకవర్గం ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని హెచ్చరించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దొంగల ముఠా నాయకుడని, జడ్పిటిసి ,ఎంపీపీ పదవులను అమ్ముకున్నడనీ ఆరోపించారు. ఎమ్మెల్యే పదవిని అధికారాన్ని అడ్డం పెట్టుకొని వందల కోట్ల రూపాయలు సంపాదించుకోవడమే కాకుండా సొంత గ్రామంలో ఉన్న చెరువుకు సంబంధించిన భూమిని కూడా దాదాపు 45 ఎకరాలు మీ కుటుంబ సభ్యులపై 1బీ, అడంగల్ లో ఆన్లైన్లో ఎక్కుంచుకున్నాడనీ విమర్శించారు.



## వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైద్య సేవలు..

మడకశిర మేజర్ న్యూస్ : కుటుంబ బంధు మిత్రుల నడుమ అట్టహాసంగా నేటి తరం జన్మదినం జరుపుకుం టున్న వేల తద్విరుద్ధంగ రాష్ట్రేతర వాసి వృద్ధాశ్రమం లో వృద్ధులకు తన స్వహస్తాలతో వైద్య సేవలు చేసి వారి నడుమ నిరాడంబ రంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మడకశిర ప్రాంతం కు సరిహద్దున వుంటున్న కర్నాటక రాష్ట్రంకు చెందిన డాక్టరు ప్రభాకర్ రెడ్డి తన జన్మదిన వేడుకలను పట్టణ పరిధిలో వుంటున్న శ్రీ తులసీ ధామ వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. ఈసందర్భంగా పావగడ పట్టణంలోని భారతి క్లీనిక్ నిర్వహిస్తున్న డాక్టరు చెక్కారెడ్డి సాయంతో వృద్ధులకు మెడికల్ చెకప్ నిర్వహించి బిపి, షుగర్, థైరాయిడ్ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి , వృద్ధులతో వారి బాగోవులు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమమునిర్వహ ణ చాలా బాగున్నదని సంతృప్తి వ్యక్తంచేస్తూవృద్దుల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మరుపురాని జ్ఞాపకంలా నిలిచిపోతుంద న్నారు.



## గవర్నర్ చేతుల మీదుగా ఎంఫిల్ పట్టా పొందిన దళితులు

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర మండలం చంద్రకచెర్ల గ్రామ వాసులు అందులోను ఒకే కుటుంబా నికి చెందిన దళిత సోదరులు ఇద్దరు ఒకే యూనివర్సిటీలో ఒకే వేదికపై ఎంఫిల్ పట్టా గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా శంకర్ నారాయణ,చక్రవర్తి లు ఇద్దరు తీసుకున్నారు. చందకచెర్ల గ్రామానికి చెందిన సదానందం ,పద్మావతి దంపతుల కుమారులు శంకర్ నారాయణ,చక్రవర్తి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంఫిల్ పట్టాను 16వ స్నాతకోస్తవ సందర్భంగా ఫిబ్రవరి 28వ తేదీన పొందారు. కాగా శంకర్ నారాయణ శ్రీశైలం మండలంలోని చెంచుల సామాజిక ఆర్థిక పరిస్థితులు, పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి పట్టా పొందారు. సోదరుడు చక్రవర్తి కూడా శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ చరిత్ర ,కదిరి పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి ఎంఫిల్ పట్టా పొందారు. ఒకే కుటుంబంలో జన్మించిన సోదరులు ఇద్దరు ఒకే వేదిక మీద తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా ఎంఫిల్ పట్టా పొందడం పట్ల గ్రామస్తులు, అభిమానులు అభినందనలతో ముంచెత్తారు.



# మాదిగ అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నవయుగ అంబేద్కర్, మహాజన నేత, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో యస్సి వర్గీకరణ పోరాటంలో భాగంగా శుక్రవారం మార్చి ఒకటవ తేదిన మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం నగరంలో మున్సిపల్ ఆఫీసు ముందు యం.ఆర్.పి.యస్ జండా కట్ట వద్ద అమరవీరులకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 1994లో ప్రకాశం జిల్లా ఈదుముడు గ్రామంలో 20 మంది యువకుల తోటి హక్కులు ఆత్మగౌరవం కోసం ఏర్పాటు చేసుకొని వర్గీకరనే లక్ష్యంగా 59 కులాలకు జనాభా దామాషా ప్రకారం సమ న్యాయం జరగాలనే ఉద్దేశంతోటి మందకృష్ణ మాదిగ ఎస్సి రిజర్వేషన్స్ ఏబిసిడి లుగా వర్గీకరణ చేయాలనే డిమాండ్ తో 1998లో సికింద్రాబాద్ లోని బన్సీలాల్ పేటలో ఆమరణ నిరాహర దీక్ష చేస్తున్న సమయంలో తెల్లబల్ల రవి మాదిగ ఎస్సి రిజర్వేషన్ లను ఏబిసిడి వర్గీకరణ కోసం తాడిపత్రి యం.ఆర్.ఓ ఆఫీస్ ముందు దర్నాలో తన ఒంటిమీద కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. అనంతపురం జిల్లాలో సి.యం.నరసింహులు, మల్లయ్య,పెద్దిరాజు,శంకర్, కంభగిరి స్వామి తదితరులు వర్గీకరణ కోసం యువకులు ఆరోజు పురుగుల మందు తాగి ప్రాణాలైనా అర్పిస్తామని, ఏబిసిడి సాధిస్తామని



నినాదాలు చేస్తూ పోరాటాలు సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య యాదవ్, సామ్రాట్ కే బి మధు మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ పెద్దన్న , సభ అధ్యక్షులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎంఎస్పి వర్కింగ్ ప్రెసిడెంట్ జేసీ శేఖర్, ఎమ్మార్పీఎస్ వర్కింగ్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ మాదిగ, అధికార ప్రతినిధి శీను మాదిగ, నాగభూషణ మాదిగ,తాడిమర్రి రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు,ఎం.ఇ.ఎఫ్ జాతీయ నాయకులు సాకే అమర్నాథ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్, సూరి, దొడ్డప్ప,బేడ బుడగ జంగాల అధ్యక్షులు ఆంజి, పాల్గొన్నారు.

# బి.కె పార్థసారథికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

## - ముక్తకంఠంతో చంద్రబాబును కోరిన జిల్లా కురుబ సంఘం నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న, కురుబ సంఘాలకు పెద్దలు బి.కె పార్థసారథి కి వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఏదో ఒకచోట ఎమ్మెల్యే టికెట్ కేటాయిచ్చి, పార్టీ అధికారంలోకి వచ్చాక మంత్రి పదవి ఇవ్వాలని టిడిపి అధినేత చంద్రబాబును జిల్లా కురుబ సంఘం నాయకులు ముక్త కంఠంతో కోరారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో కురుబ సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కురువ సంఘం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిఎన్టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ళ నాగేంద్ర, కొరకు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ కుప్పంలో జరిగిన కనకదాసు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు కురుమ కుల పూజారులకు గౌరవేతనం రూ. 5000 రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో శాశ్వత సభ్యునిగా కురుబ లకు అవకాశం కల్పిస్తామని, రాజకీయాల్లో కూడా ఎక్కువ శానాల్లో కురబల కు టికెట్లు ఇస్తామని ప్రకటించారని నాయకులు తెలిపారు. అనంతపురం జిల్లాలో కురుబలు అత్యధికంగా ఉన్నారని, ఎన్నికల్లో టికెట్ల కేటాయింపుల్లో కూడా ఉమ్మడి అనంతపురం జిల్లాలో కురుబలకు రెండు ఎమ్మెల్యే, ఒక ఎంపీ టికెట్ కేటాయించాలని చంద్రబాబును కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి



సీనియర్ నాయకుడు, కురువ పెద్ద బికే పార్థసారధిని టికెట్ల కేటాయింపులో పక్కన పెట్టారని ప్రచారం జరుగుతోందని, ఆయన సర్పంచ్ స్థాయి నుండి టిడిపిలో పనిచేశారని, అతన్ని పక్కన పెడితే కురుబలకు అన్యాయం చేసినట్లేనని, టిడిపికి కురుబలు ఓట్లు వేయాలంటే తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బికె పార్థసారధిని కచ్చితంగా ఎమ్మెల్యే టికెట్ కేటాయించి పార్టీ అధికారంలోకి వచ్చాక మంత్రిని చేయాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కురువ ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని, కురువ ప్రజల ఆశయాన్ని నెరవేర్చాలని చంద్రబాబుని కోరారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు రాగే పరుశురాం మంకెన నాగేంద్ర, ఓబుల్ పతి, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, దండువారిపల్లి ఆదినారాయణ, వెంకటాపురం అక్కులప్ప, కోరే విశ్వనాథ్, వేణుగోపాల్, రాగే మురళి ,రాగే ఎల్లప్ప, నీలపాల గోపాల్, వేపుచెర్ల అంజి, కాటమయ్య రాము పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ రిజర్వేషన్లను ఏబి సిడిల వర్గీకరణ పోరాటంలో అమరులైన వారి ఆశయాలను కొనసాగిస్తామని ఎంఈఎఫ్ జాతీయ నేత బండారు శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు ఎం ఈ ఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేస్తున్న పోరాటాల్లో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొంతమంది కార్యకర్తలు అమరులయ్యారన్నారు. సిర్రా నాగేశ్వరరావు, తెల్లబండ్ల రవి, బండారు ప్రభాకర్, పొన్నాల సురేందర్, దామోదర్, మహేష్, భారతక్క , పెద్దాడ ప్రకాష్ రావు, బండారు పోతలయ్య, రాజెల్లయ్య, కేసీ లక్ష్మయ్య అమరులయ్యారన్నారు. ఆత్మ హత్యా ప్రయత్నం చేసుకొని కొందరు, చివరి శ్వాస వరకు ఉద్యమములోనే కొనసాగుతూ మరికొందరు



ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇలాంటి వారి త్యాగాల ఫలితంగానే సమీప భవిష్యత్తులో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగబోతుందని, భారత సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 6 , 7, 8 తారీఖులలో జరిగిన విచారణ తర్వాత తీర్పు రిజర్వులో ఉందన్నారు. త్వరలోనే అంతిమ తీర్పు మాదిగ ఉపకులాలకు అనుకూలంగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే మాదిగ ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన న్యాయం జరుగుతుందని నమ్మి పోరాటంలో ఉన్న ప్రతి ఒక్కరూ మాదిగ అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి సంవత్సరం మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గారి గంగాధర్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాసి శీనా, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.అశోక్ కుమార్, నాయకులు ఏ హనుమంత రావు, డి. పుల్లన్న, కిష్టప్ప, హరి, హరికృష్ణ పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను మినహాయించాలి

## - డిఈఓకు ఎస్టియు నాయకుల విజ్ఞప్తి

అనంతపురం రూరల్ న్యూస్ : పదవ తరగతి పరీక్షల విధులకు, మూల్యాంకనంకు చిన్నపిల్లలు ఉన్న మహిళ ఉపాధ్యాయురాలను, దీర్ఘకాలిక బాధపడుతున్న ఉపాధ్యాయులను మినహాయించాలని డిఈఓ వరలక్ష్మికి ఎస్ టి యు నాయకులు శుక్రవారం వినతి పత్రం



అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవతరగతి పబ్లిక్ పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ 20% అదనంగా ఉపాధ్యాయులు నియమించాలన్నారు. మెడికల్ బిల్లులను సత్వరమే పరిష్కరించాలని పురపాలక నగరపాలక, పురపాలక ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు ,రాష్ట్ర అదన ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ సూర్యనారాయణ గౌడ్ ,సురేష్ కుమార్, జిల్లా నాయకులు మహమ్మద్ రఫీ, రాజశేఖర్, దివాకర్ నాయుడు, మురళీకృష్ణ ,ప్రభాకర్, మల్లికార్జున, విరుపాక్షి గౌడ్, కృష్ణమూర్తి నాయుడు, సిపిఎస్ కన్వీనర్ రవి, రామాంజనేయులు, శ్రీనివాసులు ,బాబ్జి నాయక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడులు..

## - రూ.25100లు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల పరిధిలోని చెనేపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాటాడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రూ.25100లను, మూడు సెల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# మెట్టుకు బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం... భారీ ఎత్తున ర్యాలీ



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం నందు శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాయదుర్గం అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం నందు విజయ సంకల్పయాత్ర భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా కనేకల్ క్రాస్ నందు అభిమానులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. ఎంపీ అభ్యర్థి మాల గుండ్ల శంకర్ నారాయణ. ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అశేష జన సమూహం మధ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి దిగవు గేరి మీదుగా సంజయ్ నగర్, నేసే పేట, ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొనందుకు మొబైల్ చుట్టుపక్కల గ్రామాల నుండి వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కనేకల్ మెయిన్ రోడ్ అంతా ఎటు చూసినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలతో రెపరెపలాడాయి. ప్రజలకు అభివందం తెలుపుతూ చేతుల ఊపుతూ కి ర్యాలీ ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఏడిసిసిడి బ్యాంక్ చైర్మన్ పామిడి వీర, రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎంట్రకాల వంద్రప్ప, ఏవన్ కాంట్రాక్టర్ జయరామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ ఆలూరు చిక్కన్న కేశవరెడ్డి, ఆది సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్కే బద్రీనాథ్, బ్రహ్మయ్య, వరికూటి హంపారెడ్డి, కోనాపురం బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపిన

# న్యాయసాధన సభ

**- కాంగ్రెస్ మేనిఫెస్టోతో విజయం తథ్యం**

**- ఉరవకొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి రామానాయుడు**

విడపనకల్లు, మేజర్ న్యూస్ : ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని. ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి పొడపాటి రామానాయుడు పేర్కొన్నారు. వజ్రకరూరు మండలంలోనిలోని కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి రామానాయుడు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వ పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు.. ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రైల్వే జోన్‌లతో పాటు పెద్ద పరిశ్రమలు రావాలన్న ఉన్న పరిశ్రమలు ప్రైవేటుపరం కాకుండా ఉండాలన్న అది కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి రూ.5000లు పెన్షన్ ఇస్తోందని అనంతపురంలో జరిగిన న్యాయసాధన సభలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు వైస్ షర్మిల ప్రకటించారన్నారు. దీంతో పాటు రైతులకు రుణమాఫీ, స్త్రీలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర వాటిపై ఎన్నికల ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు. ఉరవకొండ నియోజకవర్గం నుండి అనంతపురంలో జరిగిన న్యాయ సాధన సభకు తరలివచ్చిన కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి కేశవరెడ్డి సీపీఐ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, జె. మల్లికార్జున నియోజకవర్గ కార్యదర్శి, ఎం. చెన్న రాయుడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి, కాంగ్రెస్ మండల పందికుంట శ్రీకాంత్ వర్మ, సిపిఎం, నాయకులు ఉరవకొండ నెట్టెం మధు, సిపిఎం రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రేగాటి చెన్నప్ప, సోనియా సీన జిల్లా కార్యదర్శి, హెూతూరు లింగన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, బి సుంకన్న, కుమార్ స్వామి, పాల్తూరు హనుమంతు, సిపిఎం, సిపిఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నాయకుల ధర్నాకు మద్దతు తెలిపిన

# కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ ధోరణికి నిరసనగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాకు మద్దతుగా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ కార్మికుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణి పద్ధతి సరైంది కాదని ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా చేపట్టిన ఏపీటీఎఫ్ నాయకులు సమస్యలు పూర్తిగా విన్న అమిలినేని సురేంద్రబాబు మీరు చేపట్టిన పోరాటానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమంలో మద్దతు తెలియజేస్తూ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమిలిలేని సురేంద్రబాబుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, పాపం పల్లి రామాంజనేయులు, వైపి రమేష్ శర్మ స్వలి, శ్రీనివాస్ రెడ్డి, సత్తి, అనిల్ చౌదరి, రామాంజనేయులు, మల్లికార్జున, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

